సమావేశము - II
వాల్యూము - IV
నెం. 3

వెల : రూ. 21-00
21 నవంబర్, 2014
శుక్రవారము,
(శక సం. 1936,
కార్తీక - 30)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక

1. సభా కార్యక్రమము ... 1

ప్రభుత్వ తీర్మానము :

రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అంతర్భాగంగా ఉన్న డొమెస్టిక్ విమానాశ్రయాన్ని వేరు చేస్తూ ఎన్.టి. రామారావు గారి పేరు పెట్టడం పట్ల అభ్యంతరాన్ని వ్యక్తం చేయడం గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు ... 4

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు ... 14

4. సభా కార్యక్రమము : ... 18

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

*****

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా.వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు

## అధికార నివేదిక

## (రెండవ సమావేశము - తొమ్మదవ రోజు)

## శుక్రవారము, నవంబరు 21, 2014

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### సభా కార్యక్రమం

(సర్వశ్రీ మహమ్మద్ షబ్బీర్ ఆలీ, కొంపల్లి యాదవరెడ్డి, పొంగులేటి సుధాకర్ రెడ్డి, పాతూరి సుధాకర్ రెడ్డి, కర్నె ప్రభాకరు, ఎస్. జగదీశ్వర్ రెడ్డి తదితరులు తమ తమ స్థానాలలో నిలుచున్నారు.)

శ్రీ మహమ్మద్ షబ్బీర్ ఆలీ (శాసన సభ నియోజక వర్గం) : అధ్యక్షా, ఈ రోజు శంషాబాద్ ఎయిర్‌పోర్టు రాజీవ్ గాంధీ గారి పేరు మీద ఉన్న దానిని మార్చారు....

మిస్టర్ ఛైర్మన్ : ఈ రోజు మనకు బిజినెస్ ఎక్కువగా ఉన్నది. ప్రశ్నోత్తరాల సమయాన్ని త్వరగా ముగించుకుందాం.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియకుండా, శంషాబాద్ ఎయిర్‌పోర్టు పేరును మార్చి ఎన్.టి. రామారావుగారి పేరు పెట్టారు. ఇది చాలా అన్యాయం. దీనిపై ఈ సభ యునానిమస్‌గా ఒక తీర్మానాన్ని చేద్దాం...

(అంతరాయం)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, ఇది చాలా అన్యాయం. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం సరైనది కాదు. పూర్వము ఉన్న పేరునే కొనసాగించాలి.

మిస్టర్ ఛైర్మన్ : ముందు ప్రశ్నోత్తరాల సమయం అయిన తరువాత మాట్లాడదాం....

(ఈ క్రమంలో సభ్యులు సర్వ శ్రీ మహమ్మద్ షబ్బీర్ ఆలి పొంగులేటి సుధాకర్ రెడ్డి, పాతూరి సుధాకర్ రెడ్డి, కొంపల్లి యాదవరెడ్డి, ఎస్. జగదీశ్వర్ రెడ్డి, టి. భానుప్రసాద రావు, ఎం.ఎస్. ప్రభాకర రావు, ఎం. రంగారెడ్డి, సబావట్ రాములు నాయక్, టి. సంతోష్ కుమార్, కర్నె ప్రభాకర్, కాటేపల్లి జనార్థన్ రెడ్డి, బి. వెంకట్రావు, పూల రవీందర్, బాలసాని లక్ష్మీనారాయణ తదితరులు పోడియంను చుట్టి ముట్టి, "ఎన్‌డిఏ కక్ష సాధింపు నిర్ణయాలు నశించాలి., శంషాబాద్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుకు రాజీవ్ గాంధీ గారి పేరునే కొనసాగించాలి, we want justice"... అనే నినాదాలు చేయసాగారు.

(అంతరాయం)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : రాజీవ్‌గాంధీ గారి పేరును యధావిధిగా కొనసాగించాలి...

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి : రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియకుండా చేసిన చర్యలను ఖండించాలి...

మిస్టర్ ఛైర్మన్: సభ సాంప్రదాయాన్ని పాటించండి. ప్రశ్నోత్తరాల సమయం తరువాత మాట్లాడుకుందాం... తప్పకుండా మీ అందరికీ అవకాశం ఇస్తాను, మాట్లాడుదురుగాని.... దయచేసి సభ్యులందరూ సహకరించాలి.

(అంతరాయం)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: ఎన్.డి.ఎ. కక్షసాధింపు నిర్ణయాలు నశించాలి..., శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు రాజీవ్‌గాంధీ గారి పేరునే కొనసాగించాలి...

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : ఇది పెద్దల సభ. సభ సాంప్రదాయం పాటించండి. దయచేసి సభ్యులందరూ సహకరించండి. ప్రశ్నోత్తరాల సమయం తరువాత మాట్లాడుకుందాం. పెద్దలు శ్రీ డి. శ్రీనివాస్ గారు మాట్లాడతారు.

శ్రీ డి. శ్రీనివాస్ : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, నేను మీకు అప్పీల్ చేసేదేమంటే, అనుకోని రీతిలో తెలంగాణా రాష్ట్రప్రభుత్వ

గౌరవాన్ని ఎన్‌డిఎ ప్రభుత్వం పూర్తిగా తీసివడేసింది. కనీసం, ప్రభుత్వాన్ని సంప్రదించకుండా, ఒక కాంట్రవర్సల్ నిర్ణయాన్ని తీసుకున్నారంటే, అది శ్రీ రాజీవ్‌గాంధీగారి పేరు పైన ఆయన ఏ పార్టీవారైనా, దేశం కోసం త్యాగం చేసిన వ్యక్తి, మాజీ ప్రధాని, దేశం కోసం ప్రాణాలర్పించారు. ఈ సందర్భంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఆయన పేరును మార్చడమే పెద్ద తప్పు. అసలు మార్చవలసిన అవసరమే లేకుండే. ఆ పేరు మార్చి, ఎన్.టి.ఆర్.గారి పేరు పెట్టడం ఎంతవరకూ సబబు అనేది వారికే అర్థం కావాలి. అది కరెక్టు కాదు. అందుకే సభ అభిప్రాయం యునానిమస్‌గా తీసుకోవాలి...

మిస్టర్ ఛైర్మన్ : ముందుగా ప్రశ్నోత్తరాల సమయం పూర్తి అయిన తరువాత మాట్లాడదామని అన్నాను. దయచేసి సభ్యులందరూ సహకరించండి....

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, ఎన్‌డిఎ కక్ష సాధింపు చర్యలు చాలా అన్యాయం. మీరు రెండు సభల అభిప్రాయాన్ని తీసుకోండి...

మిస్టర్ ఛైర్మన్ : ప్రశ్నోత్తరాల సమయం తరువాత ఈ అంశాన్ని చర్చిద్దాము...

(పోడియం వద్ద ఉన్న సభ్యులు "ఎన్‌డిఎ" కక్ష సాధింపు చర్యలు నశించాలి,

శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు " రాజీవ్‌గాంధీ గారి పేరునే కొనసాగించాలి" అని నినాదాలు చేయసాగారు.)

మిస్టర్ ఛైర్మన్ : సభను అరగంట సమయం వరకూ వాయిదా వేస్తున్నా.

(Then the House adjourned at 10.06am for half-an hour.)

**12.20 మ.**

(విరామానంతరం సభ తిరిగి గం. 12.25 నిమిషాలకి ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానం వహించారు)

MR. CHAIRMAN: I request the Minister for Irrigation & Legislative Affairs to move the Government Resolution.

శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి : అధ్యక్షా, స్వర్గీయ శ్రీ రాజీవ్‌గాంధీ దేశం కొరకు ముక్కలు ముక్కలై ప్రాణత్యాగం చేసినటువంటి వ్యక్తి. కొత్త ఎయిర్‌పోర్ట్ ఇది. పాత ఎయిర్‌పోర్టు బేగంపేట ఇష్యూలో ఆల్‌రెడీ ఉన్నది. ఇప్పుడు దాన్నొక ఇష్యూ చేసి, కుట్రపూరితంగా, ప్రభుత్వానికి తెలియకుండా చేసారు. తెలంగాణ ప్రజలను అవమానం చేశారు. ఎన్టీఆర్‌ని నేను ఏదో తక్కువ చేశానని కాదు. ఆయన మంచి నటుడు. కాని ఉన్న పేరుని, కొత్త ఎయిర్‌పోర్టు నిర్మాణం జరిగి, ఇంటర్నేషనల్ స్థాయిలో, అనేక త్యాగాలు చేసినటువంటి వ్యక్తి పేరు మార్చడం చాలా అన్యాయం. తక్షణం దీనిని ఉపసంహరించుకోవాలనే డిమాండుని మేమంతా ఏకపక్షంగా వ్యక్తపరిచాం. మా సోదరులు కూడా అర్థంచేసుకుని, అందరూ సహకరిస్తారని మా విజ్ఞప్తి.

శ్రీ అరికెల నర్సారెడ్డి : (స్థానిక సంస్థలు) అధ్యక్షా, మరి ఈ వేళ స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారి పేరు ఎందుకంటే ఇక్కడ మనకి కొత్త రాష్ట్రం వచ్చింది. కొత్త రాష్ట్రం వచ్చిందని ఈ సమస్య కాదు, సమైక్య రాష్ట్రం ఉన్నప్పుడే స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు, స్వర్గీయ శ్రీ రాజీవ్‌గాంధీల పేర్లు ఉండేవి. కొత్త ఎయిర్‌పోర్టు కట్టినప్పుడు ఆ రెండు పేర్లు బోర్డులలో, రాజీవ్‌గాంధీ పేరు తీసుకువచ్చారు, ఎన్టీరామారావుది అక్కడే పడేసారు. అప్పటినుంచే మేము ప్రభుత్వం మీదపోరాటం చేస్తున్నాము. ఇది కరెక్టు కాదు, అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. అందరూ గౌరవనీయులే. శ్రీ నందమూరి తారకరామారావు గౌరవనీయులే, స్వర్గీయ శ్రీ రాజీవ్‌గాంధీ గౌరవనీయులే. ఆ రోజునుంచి పోరాటం నడుస్తూ ఉంది. ఈ వేళ మన రాష్ట్రవిభజన జరిగింది. ఈ ఇష్యూ ఈ వేళ కొత్తగా వచ్చింది కాదు. ఆల్‌రెడీ ఉన్నదే. ఎన్టీరామారావు ఒక మహానుభావుడు. తెలుగువాడి ఆత్మగౌరవాన్ని కాపాడినటువంటి వ్యక్తి. దీనిని ఎవరూ వ్యతిరేకిస్తారని అనుకోను. కాంగ్రెసు పార్టీగాని, తెలుగుదేశంగాని, అందరికి ఆయన ఒక రాముడు, ఒక కృష్ణుడు, ఒక భీముడు అయిన వ్యక్తి అధ్యక్షా. ఈ రాష్ట్రానికి ఒక ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి ఆయన. పేదవాడికి పట్టెడన్నం లేని పరిస్థితిలో కూడు, గూడు, గుడ్డ తెచ్చినటువంటి మహానుభావుడు. తెలంగాణ ప్రాంతంలో రొట్టెతిని బతికేటప్పుడు, అన్నం తెచ్చిన మహానుభావుడు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: దయచేసి సభ్యులు సహకరించాలి. కూర్చోండి ప్లీజ్ .....

శ్రీ టి. హరీష్‌రావు : (సిద్ధిపేట) అధ్యక్షా, ఈవేళ కేంద్రప్రభుత్వము ఏదైనా ఒక నిర్ణయం తీసుకునేటప్పుడు ఉన్నటువంటి పద్ధతి ఏమిటంటే రాష్ట్రాలని సంప్రదించాలి. ప్రభుత్వంతో మాట్లాడవలసి ఉంది. కాని కేంద్రప్రభుత్వం ఏకపక్షంగా,

రాష్ట్రాన్ని సంప్రదించకుండా ఏదైతే నిర్ణయం తీసుకుందో ఇది యావత్తు తెలంగాణ ప్రజలని అగౌరవపరచేదిగా ఉంది. అంటే ఈ రాష్ట్రం కూడా ఈదేశంలో ఒక భాగమే. ఈ రాష్ట్రానికి సంబంధించి ఒక ప్రధానమైన నిర్ణయం తీసుకునేటప్పుడు ఈ రాష్ట్రప్రభుత్వాన్ని, ఈ రాష్ట్ర ప్రజల మనోభావాలని తెలుసుకోవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వం మీద ఉంటుంది. కానీ రాష్ట్రానికి తెలియకుండా, రాష్ట్రప్రభుత్వాన్ని సంప్రదించకుండా ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయంపట్ల గౌరవసభ్యులు తీవ్రమైన నిరసనని వ్యక్తంచేయడం జరుగుతా ఉంది. అందువల్లనే గౌరవసభ్యుల యొక్క మనోభావాలను అర్థంచేసుకుని, ఈ పక్షం ఆ పక్షం అని కాదు, అన్ని పక్షాలు కలిసి, వారి అభిప్రాయాలు చెప్పిన మేరకు ప్రభుత్వమే ముందుకు వచ్చి ఒక తీర్మానం ప్రవేశపెట్టాలని నిర్ణయించడం జరిగింది. దాని ప్రకారం ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను.

## ప్రభుత్వ తీర్మానం

## రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అంతర్భాగంగా ఉన్న డొమెస్టిక్ విమానాశ్రయాన్ని వేరు చేస్తూ ఎన్.టి.రామారావు గారి పేరు పెట్టడం పట్ల అభ్యంతరాన్ని వ్యక్తం చేయడం గురించి

హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అంతర్భాగంగా ఉన్నటువంటి డొమెస్టిక్ విమానాశ్రయాన్ని వేరు చేస్తూ యన్.టి.రామారావు పేరు పెట్టడం పట్ల తెలంగాణ శాసనమండలి విచారం వ్యక్త పరుస్తున్నది.కేంద్రప్రభుత్వం ముందుకు ఈ ప్రతిపాదన వచ్చినప్పుడు తెలంగాణ ప్రభుత్వంతో కనీసం సంప్రదించకుండా నిర్ణయం తీసుకోవడం పట్ల ఈ శాసనమండలి అభ్యంతరాన్ని వ్యక్తపరుస్తున్నది కేంద్రప్రభుత్వం తమ నిర్ణయం మార్చుకొని యథాతథస్థితిని కొనసాగించాల్సిందిగా కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తెలంగాణా శాసనమండలి తీర్మానిస్తున్నది.

MR. CHAIRMAN: The question is that;

"హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అంతర్భాగంగా ఉన్నటువంటి డొమెస్టిక్ విమానాశ్రయాన్ని వేరు చేస్తూ యన్.టి.రామారావు పేరు పెట్టడం పట్ల తెలంగాణ శాసనమండలి విచారం వ్యక్తపరుస్తున్నది. కేంద్రప్రభుత్వం ముందుకు ఈ ప్రతిపాదన వచ్చినప్పుడు తెలంగాణ ప్రభుత్వంతో కనీసం సంప్రదించకుండా నిర్ణయం తీసుకోవడం పట్ల ఈ శాసనమండలి అభ్యంతరాన్ని వ్యక్తపరుస్తున్నది కేంద్రప్రభుత్వం తమ నిర్ణయం మార్చుకొని యథాతథస్థితిని కొనసాగించాల్సిందిగా కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తెలంగాణా శాసనమండలి తీర్మానిస్తున్నది."

(PAUSE)

The motion moved and the Resolution was unanimously adopted.

12.40 మ. శ్రీ డి. శ్రీనివాస్‌: అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో చాలాసార్లు ఇటువంటి పరిస్థితులు వస్తాయి. ప్రధానంగా ఈ తీర్మానం ప్రవేశపెట్టినందుకు మంత్రి హరీష్‌రావు గారిని, ముఖ్యమంత్రి గారిని నేను అభినందిస్తున్నాను. తెలుగుదేశం పార్టీ సభ్యులు ఆరోపణలు చేసినట్లు, టిఆర్‌యస్ కాంగ్రెస్ కలిసిపోవడం కాదు. రాజకీయాలలో ఇష్యూని బట్టి వ్యవహారం జరుగుతుంటుంది. ఈ ప్రభుత్వానికి మేము నిర్మాణాత్మకమైన సహకారాన్ని ఇస్తున్నాం. రాజీవ్ గాంధీ గారు చేసిన త్యాగం, దేశం కోసం ఆయన ఎలా మరణించారో ప్రతి ఒక్కరికీ తెలుసు. ఆయన పేరు తీసేసి యన్.టి.రామారావు గారి పేరు పెట్ట డమంటే దీంట్లో దురుద్దేశ్యం ఉంది. యన్.టి.రామారావు గారు ముఖ్య మంత్రిగా చేశారు, ఆయన మహానుభావుడు, గొప్ప వ్యక్తి, చనిపో యారు. ఆయన పట్ల మాకు వేరే అభిప్రాయం ఏమీ లేదు. ఇప్పుడు ఆయన్ని ఎందుకు బజారులోకి తీసుకరావాలి? వాళ్ల ఉద్దేశ్యం చక్కగా ఉంటే – రేపు ఆంధ్రప్రదేశ్‌లో చాలా పోర్టులు వస్తున్నాయని చెబుతు న్నారు కదా, వాటికి ఆయన పేరు పెట్టుకోండి, మేము వద్దనడం లేదు కదా. బేగంపేటలో ఉన్న ఎయిపోర్టుకి రెండు పేర్లుండేవని అంటు న్నారు. దాన్ని కూడా నేను క్లియర్ చేయదలుచుకున్నాను. ఒర్జిన ల్‌గా ఎయిర్‌పోర్టు రామారావు గారి పేరు మీద ఉండె. ఇంటర్నేషనల్ టెర్మినల్ కట్టిన తర్వాత దానికి రాజీవ్ గాంధీ గారి పేరు పెట్టారు. తర్వాత శంషాబాదులో కొత్తగా కట్టిన ఎయిర్‌పోర్టుకి టోటల్‌గా రాజీవ్ గాంధీ గారి పేరు పెట్టారు. ఇక్కడ ఉండేది కాబట్టి అక్కడ ఉండా లని అంటే ఏమైనా అర్థం ఉందా? ఏమి మాట్లాడుతున్నారు మీరు? మనం ఎలాగూ విడిపోయాం, తెలంగాణాలో రామారావు గారి పేరుండా లని అంటున్నారు. అదే రామారావు గారిని పారద్రోలడానికి ఆయన మీద రాళ్లు, చెప్పులతో కొట్టారు కదా! శంషాబాదు ఎయిర్‌పోర్టుకి రాజీవ్ గాంధీ గారి పేరుంది, అది ఉండాలి. దేశం కోసం త్యాగాలు చేసిన వారి గురించి ఏమాత్రం వేరుగా మాట్లాడినా ఇండియా ఆలో చన సరిగా లేదని ప్రజల్లో ఎక్స్‌పోజ్ అవుతారని, జాగ్రత్తగా ఉండాలనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

**నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వా(గూప సమాధానములు**

మిస్టర్ ఛైర్మన్‌: ఇప్పుడు క్వశ్చన్ అవర్ . ఈరోజు ఎవరు క్వశ్చన్ అడిగారో వారికే పరిమితం అవుదాం, దీన్ని గౌరవ సభ్యులందరూ దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను.

ప్రశ్న నెం.240...

సర్వశ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి, కె.ఆర్.ఆమోస్, ఎంఎల్‌సిలు

గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) పాలమూరు ఎత్తిపోతల సాగునీటి పథకం నిర్మాణం ప్రభుత్వ పరిశీలనలో ఉందా?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

సాగునీటి శాఖా మంత్రి(శ్రీ టి. హరీష్ రావు)

అ) అవునండీ.

ఆ) సర్వే, దర్యాప్తు, సవివరమైన ప్రాజెక్టు నివేదికను రూపొందించడం కోసం 1.8.2014 తేదీ జీ.ఓ.ఆర్.టి.నెం.69 ద్వారా ప్రభుత్వం పరిపాలన ఆమోదాన్ని ఇచ్చింది. ఈ పనిని మెజర్స్ ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాకు అప్ప గించడమైంది.

శ్రీ కె.ఆర్. ఆమోస్‌: (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, ఎ ప్రశ్నకి సమాధానం అవునండీ అని చెప్పారు. బి– ప్రశ్నకి సర్వే, దర్యాప్తు, సవివరమైన ప్రాజెక్టు నివేదికను రూపొందించడం కోసం 1.8.2014 తేదీ జీ.ఓ.ఆర్.టి.నెం.69 ద్వారా ప్రభుత్వం పరిపాలన ఆమోదాన్ని ఇచ్చింది. ఈ పనిని మెజర్స్ ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాకు అప్పగించడమైందని చెప్పారు.

అధ్యక్షా, పాలమూరు జిల్లా మొదటి నుం। వెనకబడిన జిల్లా. దానికి ఎన్ని ప్రోగ్రామ్సు తీసుకున్నా, ఇరిగేషన్‌లో ఎన్ని లిఫ్టులు పెట్టినా కరవే కాబట్టి మంత్రిగారు చెబుతున్న సర్వే రిపోర్టును త్వరగా తెప్పించి ప్రాజెక్టుని పూర్తి చేస్తే బాగుంటుంది. ఎప్పటిలోగా దీన్ని పూర్తి చేస్తారో సవివరంగా మంత్రిగారు చెబితే బాగుంటుంది.

శ్రీ కె. యాదవరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో కొన్ని వివరాలున్నాయి. ఈ పథకాన్ని రంగారెడ్డి జిల్లా నుంచి తప్పించి వరంగల్ వరకు తీసుకుపోతున్నారని ఈమధ్యనే పత్రికా కథనాలు వచ్చాయి. ఈ పథకం ద్వారా వెస్ట్ రంగారెడ్డి జిల్లాకి చాలా లబ్ధి చేకూరే అవకాశం ఉంది, ఇక ఏ పథకం ద్వారా ఈ ప్రాంతానికి నీళ్లిచ్చే అవ కాశం లేదు కాబట్టి ఈ న్యూస్‌లో ఏమైనా సత్యం ఉందా?

శ్రీ టి. హరీష్ రావు: అధ్యక్షా, 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడడం వల్ల అత్యధికంగా నష్టపోయిన జిల్లా మహబూబ్‌నగర్ జిల్లా. హైదరాబాదు రాష్ట్రం కనుక ఉండి ఉంటే అప్పర్ కృష్ణా, బీమా, తుంగ భద్ర ఎడమ కాలువ ద్వారా దాదాపు ఏడు లక్షల ఎకరాలకు నీరందే అవకాశం ఉండేది, ఆవిధంగా ఆనాడు ప్రాజెక్టులను కాంటెప్లేట్ చేయడం జరిగింది. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడడం వల్ల ఈ అవకాశాలన్నింటినీ పూర్తిగా పోగొట్టుకున్న జిల్లా ఇది. ఈ జిల్లా విస్తీర్ణం 43.73లక్షల ఎకరాలలో ఉంది. అందులో అడవులు, ఇళ్లు పోగా వ్యవసాయ యోగ్యమైన భూమి 35లక్షల ఎకరాలు. ఈ 35లక్షల ఎకరాలకు గాను సమైక్యాంధ్రలో కాంటెంప్లేట్ చేసి 4.5లక్షల ఎకరా లకు సాగునీరు అందిస్తున్నట్లుగా చెప్పారు. వాస్తవంగా ఆ నాలుగు న్నర లక్షల ఎకరాలకు కూడా నీరు రావడం లేదు. ఆర్‌డియస్ క్రింద 87వేల ఎకరాలు సాగు కావలసి ఉండగా, 20వేలు, 30వేల ఎకరా లకు మించి పారడం లేదు. మైనర్ ఇరిగేషన్ క్రింద 75వేల ఎకరాలు సాగు కావలసి ఉండగా మహబూబ్‌నగర్ జిల్లాలో పది, పదిహేను వేల ఎకరాలకు మించి సాగు కావడం లేదు. జూరాల క్రింద ఒక లక్ష ఎక రాలకు నీరు పారుతోంది. మొత్తం కలిపితే ఈ జిల్లాలో ఈ నిము షానికి సాగు నీరు అందిస్తున్నది కేవలం రెండు, రెండున్నర లక్షల ఎక రాలు మాత్రమే, ఇది పూర్తిగా పారుతున్న పరిస్థితి లేదు.

పాలమూరు ఎత్తిపోతల పథకమున్నది చాలా రోజుల నుంచి ఉన్న డిమాండు. ఎప్పుడైతే నల్గొండ జిల్లాలో ఎయంఆర్‌పి ప్రాజెక్టు వచ్చి సక్సెస్ అయిందో, ఆ ప్రాజెక్టు క్రింద రెండు లక్షల ఎకరాలకు నీరు పారుతుంటే, మాకు కూడా ఎత్తిపోతల పథకం పెట్టాలి, కరువు జిల్లా, వలసల జిల్లా, ఆకలి జిల్లా, ఎటువంటి అవకాశాలు లేక దేశంలో అత్య ధికంగా వలసలు పోతున్న జిల్లా మాది కనుక ఈ పాలమూరు ఎత్తి పోతల పథకాన్ని చేపట్టాలని మహబూబ్‌నగర్ జిల్లా ప్రాంత ప్రజలు ఉద్యమాలు చేస్తున్నారు. ప్రజా సంఘాలు, తెలంగాణ రిటైర్డ్ ఇంజి నీర్లు, చాలా మంది ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తూ వచ్చారు. కెసిఆర్ నాయకత్వంలో టిఆర్‌యస్ పార్టీ చాలా సందర్భాలలో పాలమూరు ఎత్తిపోతల పథకం మీద మొదటి నుం। పోరాడుతూ వస్తోంది. ఈ ప్రాజెక్టు వల్ల ఇటు మహబూబ్‌నగర్ జిల్లాతోబాటు రంగారెడ్డి జిల్లా, నల్గొండ జిల్లాలలో కూడా సాగునీటి సౌకర్యం వచ్చే అవకాశం ఉంది. ఎన్నో ధర్నాలు, ఎన్నో రౌండ్ టేబుల్ సమావేశాలు, అవగాహనా సద స్సులు, అనేక కార్యక్రమాలు దీనికోసం జరుగుతూ వచ్చాయి. ఈ సమైక్య రాష్ట్రంలో నీళ్లు రావు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఈ ప్రాజెక్టు వస్తుంది, ముందుకు పోతుందనే ముగింపుకి ఈ జిల్లా ప్రజలు రావడం జరిగింది. కరెక్టుగా, ఎగ్జాక్టుగా ఈరోజు అదే జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారు జీఓ

నెం.69 ద్వారా ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా, ఇదొక ప్రతిష్ఠాత్మకమైన సంస్థ, వాళ్లకిచ్చి మీరు వెంటనే డిపిఆర్ తయారుచేసి మాకు ఇవ్వండి, ఈ ప్రాజెక్టుని ముందుకు తీసుకపోతామని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే ఇందులో రెండు ప్రాజెక్టులున్నాయి, ఒకటి- పాలమూరు ఎత్తిపోతల పథకం, రెండు - జూరాల-పాకాల ప్రాజెక్టు. మహబూబ్‌నగర్ జిల్లా వెనకబాటుతనాన్ని దృష్టిలో పెట్టుకుని మొదటి ప్రాధాన్యత పాలమూరు ఎత్తిపోతల పథకానికి ఇచ్చి, దీనికి సంబంధించిన డిపిఆర్ తయారు చేసి ఇవ్వమని చెబుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ పాలమూరు ఎత్తిపోతల పథకం ఉద్దేశ్యం - ఒక లక్ష క్యూసెక్కుల నీరు ఈరోజు జూరాల దగ్గర ప్రవాహం ఉంది. అక్కడి నుంచి ఒక 25రోజుల్లో 70టియంసిల నీటిని లిఫ్ట్ చేసి మూడు జలాశయాలు నింపి, పది లక్షల ఎకరాలకు సాగునీరు, ఆ ప్రాంత ప్రజలకి తాగునీరు, ఆ ప్రాంతంలో వచ్చే పారిశ్రామిక అవసరాలకు నీటిని అందించాలన్నది ఈ కార్యక్రమం ఉద్దేశ్యం. ప్రాజెక్టులోని ప్రధానాంశాలు - జలాశయం నుంచి హెడ్ రెగ్యులేటర్ వరకు ఐదు కిలోమీటర్ల కాలువ, ఈ కాలువ నుంచి 32వేల క్యూసెక్కులు 13.2 మీటర్ల వ్యాసం గల రెండు జంట సొరంగాలు, 23కిలోమీటర్ల ద్వారా ఈ నీటిని లిఫ్ట్ చేయడం జరుగుతుంది. జలాశయం యఫ్ఆర్‌యల్-465 అడుగులుగా నిర్ణయించడం జరిగింది. 29796ఎకరాలను ముంపు ప్రాంతంగా గుర్తించడం జరిగింది. ముంపు గ్రామాలలో 22రెవెన్యూ గ్రామాలు, 12 హ్యామ్లెట్ గ్రామాల మొత్తం 34 గ్రామాలు ముంపుకి గురవుతున్నాయని గుర్తించడం జరిగింది. 11749 హౌస్‌హోల్డ్స్ కూడా ఈ ప్రాజెక్టు వల్ల ఎఫెక్ట్ అవుతాయి. ముఖ్యంగా కుడి కాలువ ద్వారా దేవరకద్ర, అడ్డాకుల, పెద్ద మందాడి, గన్‌పూర్, బూత్‌పూర్, మహబూబ్‌నగర్, వనపర్తి మండలాలలోని గ్రామాల ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. ఎడమ కాలువ ద్వారా దన్వాడ, మంగనూరు, మక్తల్, నారాయణ్‌పేట, నర్వ, ఉట్కూర్ మండలాలకి సాగునీరు అందుతుంది. ఇది ఫస్ట్ ఫేజు, దీనికి సంబంధించి మొన్ననే వాళ్లు డిపిఆర్ సబ్మిట్ చేశారు. ఆ డిపిఆర్ ఆధారంగా ప్రభుత్వం ముందుకు పోతుంది. సెకండ్ ఫేజు డిపిఆర్, అంటే రంగారెడ్డి జిల్లాకి సంబంధించిన డిపిఆర్ కూడా పదిహేను రోజులు లేదా ఒక నెలలో వస్తుంది. సమయం వృధా కావద్దనే ఉద్దేశ్యంతో ఫస్ట్ ఫేజు డిపిఆర్ తెప్పించుకున్నాం, దాన్ని ఇంజినీరింగ్ డిపార్టుమెంటు స్క్రుటినీ చేస్తోంది. దానికి వెంటనే టెండర్లు పిలవాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. సెకండ్ ఫేజు డిపిఆర్ వచ్చిన తర్వాత దాన్ని కూడా వెవ్వెంటనే చేపట్టే దిశలో ప్రభుత్వ ఆలోచన ఉందని మనవి చేస్తున్నాను. ఈ ప్రాజెక్టు ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాలో ఏడు లక్షల ఎకరాలు, యాదవరెడ్డిగారు చెప్పినట్లుగా కరువు ప్రాంతమైన వెస్ట్ రంగారెడ్డి జిల్లాలోని పరిగి, తాండూరు, వికారాబాదు ప్రాంతాలలో 2.70లక్షల ఎకరాలు, నల్గొండ జిల్లాలో 30వేల ఎకరాలు సాగులోకి వస్తుంది. మొత్తంగా ఇది ప్రాజెక్టు యొక్క సారాంశం. ఫస్ట్ ఫేజు డిపిఆర్‌ని మొన్ననే సబ్మిట్ చేశారు, అది ఇంజినీరింగ్ డిపార్టుమెంటు స్క్రుటినీలో ఉంది. దానికి శంకుస్థాపన చేయడానికి ముఖ్యమంత్రిగారు సీరియస్‌గా ఉన్నారు. ఈ శాసనసభ సమావేశాలు పూర్తయ్యే లోపు పాలమూరు ఎత్తిపోతల పథకం మీద ప్రభుత్వం అటు శాసనసభలో, ఇటు శాసన మండలిలో ఒక డీటెయిల్డ్ స్టేటుమెంటు ఇచ్చే ఆలోచనలో ఉందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: క్వశ్చన్ నెం.163 అడిగిన సభ్యులు సభలో లేనందున దాన్ని వాయిదా వేస్తున్నాం. ఇప్పుడు ప్రశ్న నెం. 145.

ప్రశ్న నెం. 145...

సర్వశ్రీ కర్నె ప్రభాకర్, ఎస్. రాములు నాయక్, ఎమ్మెల్సీలు

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్‌లో డిఆర్‌డిఓకి చెందిన ఒక పరిశోధన యూనిట్‌ని ఏర్పాటు చేయడం కోసం 100 ఎకరాల భూమిని కేటాయించాలని ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ)(శ్రీ మహ్మద్ మహ్మూద్ అలీ):

అ) అవునండీ.

ఆ) నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాలు(విజయపురి ఉత్తరం) ఎడమ గట్టుపై సర్వే నెం.70లో 101 ఎకరాల ప్రభుత్వ భూమి ముందస్తు స్వాధీనతను కేంద్ర ప్రభుత్వ, డిఆర్ అండ్ డిఓ గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంటు డైరెక్టర్‌కు అప్పగించాలని నల్గొండ జిల్లా కలెక్టర్ గారిని ప్రభుత్వం ఆదేశించింది.

తదుపరంగా, రక్షణ మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రభుత్వపు డిఆర్ అండ్ డిఓ గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంటు డైరెక్టర్‌కు 101 ఎకరాలకు బదులుగా లభ్యంగా ఉన్న నల్గొండ జిల్లా, పెద్దవూర(మండలం), నందికొం(గ్రామం)లోని సర్వే నెం.70లోని 83 ఎకరాల 7 గుంటల విస్తీర్ణం గల భూమిని నల్గొండ జిల్లా కలెక్టర్ గారు అప్పగించడమయింది.

శ్రీ కర్నె ప్రభాకర్ : (నామినేటెడ్) అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ ప్రాజెక్టు వల్ల ఈ ప్రభుత్వానికి కలిగే ప్రయోజనం ఏమిటి? నల్గొండ జిల్లాలో పెట్టడానికి గల కారణాలేమిటి? ఈ ప్రాజెక్టు ప్రారంభమైతే ఎన్ని ఉద్యోగాలు ఇచ్చే ఆలోచన

ప్రభుత్వానికి ఉంది? ఏ దశలో ఈ ప్రాజెక్టుందో సవివరంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ సభావత్ రాములు నాయక్ః (నామినేటెడ్) అధ్యక్షా, ఈ ప్రాజెక్టుకి నల్గొండ జిల్లా, పెద్దవూర(మండలం), నందికొం(గ్రామం)లోని సర్వే నెం.70లోని 83 ఎకరాల 7గుంటల విస్తీర్ణం గల భూమిని ఇచ్చామన్నారు. ఇటువంటి సంస్థ రావడం నల్గొండ జిల్లాకి మంచిదే. మన శాస్త్రవేత్తలు ప్రపంచంలోనే మంచి పేరు తెచ్చుకుని, అనేక పరిశోధనలు చేస్తూ రాకెట్లు కూడా తయారు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తున్న ప్రాంతంలో గిరిజనులు, యస్సీలు ఎక్కువగా ఉంటారు. ఈ ప్రాజెక్టు వల్ల నాగార్జున సాగర్ కాలువ పక్కన ఉన్న గిరిజన భూములు పోతున్నాయి. ఇటువంటి వారికి ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోవాలి. నాగార్జున సాగర్ కట్టినపుడు కూడా వీళ్లకి ఉద్యోగాలు రాలేదు. ఇప్పుడు పరిశోధనా కేంద్రం వస్తోంది, నల్గొండ జిల్లాలో చదువుకున్న యస్సీ, యస్టీలు చాలా మంది ఉన్నారు. నార్త్ ఇండియా నుంచి శాస్త్రవేత్తలు కావాలన్నది గాకుండా ఈ ప్రాంతంలో ఉన్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

1.00 మ. శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, ఇది Defence related, క్షిపణి ప్రయోగాల కొరకు రాచకొండ ప్రాంతంలో దాదాపు 60కి.మీ. దూరంలో సంస్థానారాయణపురం, మంచాలపురం, రంగారెడ్డి జిల్లా ప్రాంతం. వేలాది ఎకరాల గురించి గిరిజనులు ఆందోళన పడుతున్నారు. అక్కడ చాలా చారిత్రాత్మక ఆనవాళున్నాయి. రాచకొండ ప్రాంతాన్ని డిఫెన్స్ వారు తీసుకొనేందుకు ప్రయత్నం చేస్తున్నారు. డిఫెన్స్ వారు మొట్టమొదట 25 ఎకరాలు అడిగారు. తరువాత 125ఎకరాలు అడిగారు. ఇప్పుడు 17,435ఎకరాలకు ఎఫెక్ట్ వచ్చే ప్రమాదం ఉంది. దీని వల్ల అక్కడి తండాల్లోని గిరిజనులకు ఇబ్బంది ఉంది. అందుకని ఈ రాచకొండ ప్రాంతాన్ని archeology department వారు కుట్రపూరితంగా దానిని గుర్తించలేదు. ఈ రకంగా డిఫెన్స్ వారికి ఇచ్చుకుంటూ పోతే మనకు భూమి లేక చాలా ఇబ్బందులు వస్తాయి. జాతీయ అవసరాలు ముఖ్యమే కాని, ట్రైబల్స్‌ని కూడా దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీ టి.హరీష్‌రావుః అధ్యక్షా, ఈ ప్రాజెక్టు మన రాష్ట్రానికి రావడం మనం గర్వంగా భావించాలి. దీనివల్ల రాష్ట్రానికెంతో గొప్ప ప్రయోజనాలు చేకూరుతాయి. దేశంలో చాలా రాష్ట్రాలు కూడా ప్రయత్నాలు చేసినప్పటికీ కూడా మన రాష్ట్రం యొక్క ప్రత్యేకమైన చొరవవల్లకానీ, జియోగ్రాఫికల్‌గా హైదరాబాద్ ఈ దేశంలో ఉన్నటువంటి లొకేషన్ దృష్ట్యాకానీ, ఇప్పటికే హైదరాబాద్‌లో డి.ఆర్.డి.యల్ పరిశోధనా కేంద్రం ఉన్నటువంటి దృష్ట్యా కానీ, ఇప్పటికే నాగార్జున సాగర్‌లో డి.ఆర్.డి.యల్‌కి సంబంధించిన మరొక సంస్థ పనిచేసేటటువంటి క్రమంలో ఇది మనకు అవకాశం రావడం జరిగింది.

నిజానికి వాళ్ళు దేశంలో రెండు, మూడు ప్రాంతాలు గుర్తించారు. ఆ రెండు, మూడు రాష్ట్రాలను వారు సంప్రదించినప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైనటువంటి చొరవ చూపి ఆ సైంటిస్టులతో, డి.ఆర్.డి.యల్ అధికారులతో మాట్లాడి అది మన రాష్ట్రానికి వచ్చే విధంగా చేసి, వారు నిర్ణయాన్ని తీసుకున్న 24 గంటల్లోనే గౌరవ ముఖ్యమంత్రిగారు వారికి స్థలం కూడా ఇవ్వడం జరిగింది. ఉదయం డి.ఆర్.డి.యల్ అధికారులు బెంగుళూరు నుండి వచ్చినారు. పదకొండున్నరకి ముఖ్యమంత్రిగారిని కలిసినారు. సాయంత్రంకల్లా నిర్ణయం తీసుకుని అత్యంత వేగంగా ఈ ప్రాజెక్టు మన తెలంగాణ రాష్ట్రానికి దక్కాలి. ఇది మన రాష్ట్రానికి ఉపయోగ పడుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వం యొక్క చొరవవల్ల ఈ ప్రాజెక్టు మన రాష్ట్రానికి దక్కిందనేటటువంటి విషయాన్ని మనవి చేస్తున్నాను. దాదాపు ప్రత్యక్షంగా రు. 1000 కోట్లకు పైగా పెట్టుబడి మన రాష్ట్రానికి రాబోతోంది. మనమిచ్చింది కేవలం 110 ఎకరాలు. కాబట్టి వాళ్లకి కొద్దిపాటి నీటి అవసరముంటుంది సాగర్ దగ్గర పెట్టాము. అక్కడ వాళ్లకి సేఫ్టీ కూడా ఉంది. డిఫెన్స్‌కు సంబంధించిన కొన్ని అంశాలు కూడా ఓపెన్‌గా చెప్పలేకపోయినప్పటికీ, ఇచ్చిన 110 ఎకరాలల్లోనే దాదాపు రు.1000 కోట్ల పెట్టుబడి మనకు రాబోతోంది. అయితే దీంట్లో సైంటిస్టులు, మేధావులు దేశ స్థాయిలోనే రిక్రూట్ అవుతున్నప్పటికీ, అక్కడ కొన్ని అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలు కానీ, ఇతర ఫోర్త్‌క్లాస్ ఉద్యోగాలు ముఖ్యంగా నల్లగొండ జిల్లా ప్రజలకు దొరికే పరిస్థితి ఉంది.

వాస్తవానికి మన భారతదేశంలోనే కాదు దక్షిణ ఆసియాలోనే ఇటువంటి రీసెర్చ్ సెంటర్ లేదు. దానికి సంబంధించిన టెస్టింగ్ చేయాలంటే రష్యాకు పోతున్నారు. మొత్తం ఎక్విప్‌మెంట్‌ను రష్యాకు తీసుకుపోయి, మన ఇంజనీర్లు, మన సైంటిస్టులంతా నెలల తరబడి రష్యాలో ఉండి, అక్కడ టెస్టు చేసుకుని తిరిగి మళ్ళీ మన దేశానికి రావడం జరుగుతోంది. దానితో వందల కోట్ల రూపాయలు వృధా అవుతోంది. సమయం వృధా అవుతోంది, కాబట్టి, ఇది ఇక్కడికి రావడంవల్ల భవిష్యత్తులో టెస్టింగ్ కోసం రష్యాకు పోవాల్సినటువంటి అవసరం లేకుండా, ఇక్కడ్నే టెస్టు చేసుకునే అవకాశం దొరుకుతుంది.

ఆ విధంగా ఇక్కడ దేశ భద్రతకి సంబంధించి మనం కంట్రిబ్యూట్ చేయడంతోపాటు మన భారతదేశానికే కాకుండా భవిష్యత్తులో పక్క దేశాలవాళ్ళైనా చేసుకోవాలన్నా, లేక ఇతర ప్రైవేటు వాళ్ళైనా చేసుకోవాలన్నా కూడా ఇక్కడ అవుట్‌సోర్సింగ్‌లో మన డిఫెన్స్ సంస్థ చేసేటటువంటి అవకాశం కూడా ఉంది. దీని వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతోమందికి ఉపాధి దొరికేటటువంటి అవకాశముంటుంది. ఆ ప్రాంతం అభివృద్ధి చేయడానికి కూడా చాలా ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో, సాగర్ నుంచి నీటి కేటాయింపులు, రెవెన్యూ డిపార్టుమెంట్ నుంచి భూమి కేటాయింపులు, దానికవసరమైన అన్ని క్లియరెన్స్‌లనుకూడా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా కొత్తగా ఏర్పడినటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ఈ ప్రాజెక్టు మన రాష్ట్రానికి దక్కిందనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ మొహమూద్ అలీ : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, డి.ఆర్.డి.యల్‌కు సంబంధించి మంత్రిగారు చెప్పారు. దీనితో క్వశ్చన్‌కు సంబంధంలేదు. క్వశ్చన్‌లో ఆయనకు సంబంధం ఉందంటే, మీరు చెప్పారు కాబట్టి, తప్పకుండా మొత్తం సమాచారం తీసుకొని మీకు ఇన్‌ఫాం చేస్తాను.

**తెలంగాణ అమరవీరులకు ఎక్స్‌గ్రేషియా**

ప్రశ్న నెం.136 (39)

సర్వశ్రీ ధర్మపురి శ్రీనివాస్, ఎం.ఎస్.ప్రభాకర్‌రావు, ఎం.రంగారెడ్డి, ఎం.ఎల్.సిలు

గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రి (రెవెన్యూ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలిజేస్తారా?

అ) తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాను మంజూరు చేసే పథకాన్ని ప్రారంభించడ మయిందా?

ఆ) అయితే, వాటి ప్రమాణాలు, లబ్ధిపొందే కుటుంబాల వివరాలు ఏమిటి?

ఇ) ఈ విషయంలో జిల్లాల వారిగా పంపిణీ చేసిన మొత్తం వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) (మహ్మద్ మహమూద్ అలీ)

అ) అవునండీ.

ఆ) తెలంగాణ రాష్ట్రసాధనలో తమ ప్రాణాలను త్యాగం చేసిన వ్యక్తుల కుటుంబాలకు.

ఇ) ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని పంపిణీ చేయడమవుతున్నది.

శ్రీ ధర్మపురి శ్రీనివాస్ : ఈ లిస్ట్ ప్రకారం ఎంతమంది అమరులున్నారు? ఎంత అమౌంట్ ఇస్తున్నారు? చాలామంది పిల్లల నుండి వారి పేర్లు నమోదు కాలేదనే కంప్లైంట్స్ చేస్తున్నారు. ఇది ఎప్పటికల్లా కంప్లీట్‌చేస్తారు? కాకతీయ యూనివర్సిటీలో పి.జి చేస్తున్న నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి గ్రామానికి చెందిన సుమలత అనే అమ్మాయి తండ్రి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌గా ఉండేవారు. ఆ అమ్మాయి చనిపోయి నప్పుడు ఆర్థికమంత్రి ఈటల రాజేందర్ గారు కూడా పోయి పలకరించినారు. ఈ లిస్టులో ఆమె పేరు లేదు. ఆమెకి వస్తలేదు. వాళ్ళ నాయన కాంగ్రెస్ సర్పంచిగా ఉండె కనుక ఆమెకి రాదనే టాక్ నడుస్తున్నది. చాలా ఛండాలమైన టాక్. అది మంచిది కాదు. దయచేసి సంబంధిత మంత్రి వర్యులు గమనించి ఆ అమ్మాయికి న్యాయం జరిగే విధంగా చూడాలి. ఆమెకు సంబంధించిన ఎంక్లోజర్స్ అన్నీ పెట్టి నేను కూడా అప్లికేషన్ పంపిస్తాను. దానిని దయచేసి కన్సిడర్ చేయాలి. నేను అడిగిన ప్రశ్నలకు, అనుబంధ ప్రశ్నలకు జవాబియ్యాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. రంగారెడ్డి : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, 1969 సంవత్సరంలోనూ, ఇప్పుడూ చనిపోయిన అమరవీరులకు సంబంధించి 400 అన్నారు. అంతకువముందు గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్నో సభలలో 1200 మంది త్యాగం చేశారనీ, 1969 సంవత్సరంలో 400 మంది త్యాగం చేశారనీ చెప్పేవారు. 1969 ఉద్యమంలో ఇక్కడుండేవాళ్ళు చాలామంది ఉన్నారు. వాళ్ళందరి లిస్టు ఎప్పుడిస్తారు? అప్పటిదీ, ఇప్పటిదీ కలిపి ఇస్తారా? కొంతమందికే ఇస్తారా? దాని గురించి క్లియర్‌గా చెప్తే బాగుంటుంది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, అమరవీరుల సంఖ్య 459 అని జీ.ఓలో రిలీజ్ అయ్యింది. సుధాకర్‌రెడ్డిగారు, ఎల్.ఓ.పిగారు 2000 అన్నారు. సరే దానిని మీరు పరిశీలిస్తున్నారు. ఇప్పుడు మంత్రి హరీష్‌రావుగారు సభలో ఉన్నారు కాబట్టి నేను వారి దృష్టికి ఒక విషయాన్ని తీసుకువస్తున్నాను. కామారెడ్డిలో నరేష్ అనే అబ్బాయి తెలంగాణ గురించి ఒక లెటర్ రాసి ఆత్మహత్య చేసుకున్న సమయంలో తమరు, ఆర్థికమంత్రి రాజేందర్ గారు ఇద్దరూ నరేష్ అనే అబ్బాయి గ్రామానికి వెళ్ళి బహిరంగసభలో కూడా మాట్లాడి, వాళ్ళ కుటుంబాన్ని పరామర్శించి వచ్చారు. చాలా ధన్యవాదాలు. కానీ 459 మంది లిస్టులో ఆయన పేరు లేదు. రెండవది, కరీం అనే అబ్బాయి కామారెడ్డి రైల్వే స్టేషనులో జై తెలంగాణ అని చెప్పి ట్రైను ముందుకు వెళ్ళి ఆయన ప్రాణాలు వదిలేసినపుడు, ఆయన డెడ్‌బాడీ తీసుకెళ్ళి ఇప్పుడున్న

కామారెడ్డి ఎం.ఎల్.ఏగారి ఇంటి దగ్గర పెట్టినప్పుడు నిజామాబాద్ జిల్లా బంద్ అయ్యింది. రాష్ట్రానికి బంద్ కాల్ ఇచ్చినారు. ఉస్మానియా యూనివర్సిటీ బంద్ అయ్యింది. కానీ 459 మంది అమరవీరుల లిస్టు చూస్తే కరీం పేరు కూడా దీనిలో లేదు. అలాగే జమునా అనే గిరిజన అమ్మాయి చనిపోతే ఈటల రాజేందర్‌గారుకూడా ఆ అమ్మాయి ఉంటున్న గాంధారీ గ్రామానికి పోయి మాట్లాడి వచ్చినారు. ఆ అమ్మాయి పేరు కూడా లిస్టులో లేదు. కాబట్టి ఇప్పుడిప్పుడే చాలామంది పేర్లు లేవని మన దృష్టికి వస్తోంది. కాబట్టి దయచేసి 459మందికే కుదించకుండా దానిని ఎక్స్టెండ్ చేసి ఇలాంటి కంప్లైంట్స్ వచ్చినప్పుడు మళ్ళీ ఎంక్వయిరీ చేసి ఆ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుని ఆ కుటుంబానికి ముఖ్యంగా, ఆ పిల్లలకు రెస్పెక్ట్ ఇవ్వాలని మీతో మనవి చేస్తున్నాను.

صاحب! جو بھی ہمارے پاس applications آئیں ہیں، ہم نے برابر ان پر سروے کیا، 459 ممبرس تو already آچکے ہیں، ابھی اکتوبر میں نلگنڈہ، کھمم، رنگاریڈی، عادل آباد سے دس نام اور آئے۔ ہمارے سینئر ممبر ڈی سرینیواس صاحب نے جو کہا، اور ہمارے شبیر صاحب نے بھی جو کہا، جو بھی نام آپ کے پاس ہے، برابر ہمارے پاس بھیجئے، ہم include کرتے ہوئے برابر اس کو کریں گے۔ تمام لوگوں کو دینے کا وعدہ کیا گیا ہے ضرور کیا جائے گا، اور 1969 میں جو لوگ قربانیاں دئے ہیں، یقیناً ان کا بھی سروے کیا جارہا ہے، آپ کے پاس اگر کوئی figures ہیں، اگر آپ جانتے ہیں ضرور ہماری مدد کیجئے، انہیں بھی include کیا جائے گا۔

جناب ٹی ہریش راؤ (Sri T.Harish Rao): جناب شبیر صاحب نے میرا نام لیا ہے، میں ایک بات کہنا چاہتا ہوں۔

అధ్యక్షా, ఇప్పుడు తెలంగాణా అమరుల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. గౌరవ సభ్యులు పెద్దలు డి.శ్రీనివాస్‌గారు చెప్పినట్లుగా సుమలత విషయం కావచ్చు, షబ్బీర్ అలీ గారు చెప్పిన నరేష్, కరీం విషయంలో కావచ్చు నేను ఒక్క విషయం మాత్రం చెప్పదలచుకున్నాను. మేము కూడా వాళ్ళని పరామర్శించడానికి వెళ్ళినాం. ఇవాళ ప్రభుత్వం కూడా రూ.100 కోట్లను ఈ బడ్జెట్‌లో కేటాయించింది. నిజంగా 459 మందికే ఇవ్వాలంటే రు.45 కోట్లే సరిపోతాయి. మరి రూ.100 కోట్లు ఎందుకు పెట్టినాము? దానిని దృష్టిలో పెట్టుకునే రూ.100 కోట్లు కేటాయించినాము. రూ.100 కోట్లు సరిపోకపోతే ఇంకా ఎంత అవసరమైనా ఇవ్వడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. ఎందుకంటే ఇవాళ తెలంగాణ అమరవీరులకు ఎంతచేసినా తక్కువే. ఏం చేసినా తక్కువే. మనం దానికి వెల కట్టలేము. ఏ ఒక్క అమరవీరుడు మిగిలిపోవడానికి వీలు లేదు. అందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు. ప్రతీ అమరవీరుడి కుటుంబాన్నీ ఆదుకోవాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచిస్తుంది. ఆ పాలసీమీద మనం కేబినెట్‌లోనే నిర్ణయం తీసుకున్నాం. రూ.10లక్షలు ఇవ్వడం, ఒక ప్రభుత్వ ఉద్యోగమివ్వడం, వారి పిల్లల చదువుకునేది ఉంటే వారికి ఉచిత విద్యనందించడం, ఇవన్నీ కూడా ప్రభుత్వం నిర్ణయించిందన్న విషయం మీకు కూడా తెలుసు. అయితే, జిల్లా కలెక్టర్ల నుంచి నివేదిక అడిగినప్పుడు, ఈ సంఖ్య వస్తే మన ముఖ్యమంత్రిగారు రెవ్యూ చేసి, ఈ సంఖ్య కరెక్టుగా లేదని చెప్పి ఆ డిస్ట్రిబ్యూషన్ ప్రోగ్రాంను కూడా ఆపి, తిరిగి జిల్లాల కలెక్టర్లకు చెప్పి పూర్తిస్థాయిలో మీరు రెవ్యూ చేసి ఏ ఒక్కరూ కూడా మిగిలిపోకుండా ఉండే విధంగా నివేదికలు తిరిగి తెప్పించండని ముఖ్యమంత్రిగారు ఆదేశించినారు. ఇప్పుడు ప్రాథమికంగా జిల్లా కలెక్టర్ల నుండి నివేదిక వచ్చింది. నేను గౌరవ సభ్యుల్ని కోరుకున్నదేమిటంటే ఏ పార్టీ అయినా సరే, ఏ సభ్యుడైనా సరే, మీ దగ్గరున్నటువంటి ఇటువంటి సమాచారాన్ని రాతపూర్వకంగా ప్రభుత్వానికి అందచేసినట్లయితే, రిపోర్టును జిల్లా నుంచి తెప్పించుకుని ప్రతి ఒక్క అమరవీర కుటుంబాన్ని ఆదుకుందాం. అందరమూ కలిసి పార్టీలకతీతంగా ఆదుకుందాం. ఎందుకంటే అమరవీరులకు పార్టీలంటూ లేదు. ఏ పార్టీ అని కాదు. వారు ఉద్యమంలో ఒక రాష్ట్రం కోసం త్యాగాలు అర్పించినటువంటి వాళ్ళకి మనం పార్టీలు అంటిస్తే వాళ్ళని చిన్నవాళ్ళని చేసినవాళ్ళమవుతాం. Let us not going to that. ప్రతి అమరవీరుల కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకుపోదాం. మీదగ్గర అటువంటి సమాచారమేదైనా ఉంటే రాతపూర్వకంగా ప్రభుత్వానికి అందించండి. తప్పకుండా ప్రతీ కుటుంబానికీ కూడా మనం సహాయాన్ని అందిద్దాం. అండదండల్ని అందిద్దాం. 1969 సంవత్సరం ఉద్యమకారుల విషయంలో కూడా ప్రభుత్వం రిపోర్టు అడిగింది. అయితే ఆ కుటుంబ సభ్యులు ఎవరో ఒకరు మనకు ఐడెంటిఫై కావాల్సిన అవసరముంది. 1969 సంవత్సరం ఉద్యమంలో చనిపోయినటువంటి రక్త సంబంధీకులు ఎవరున్నా సరే ఆ సమాచారాన్నికూడా అందించాలని సభ్యులను కోరుతున్నాను. ఇప్పుడొచ్చింది ఏదీ కూడా ఫైనల్ లిస్టు కాదు. మనం చివరి కుటుంబాన్ని ఆదుకునేదాకా ముందుకుపోదాం. కలిసి పనిచేద్దాం. వీరి విషయంలో అందరూ పోరాడినటువంటివాళ్ళమే. ఆ కుటుంబాలకు అండదండలందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. సభ్యుల దగ్గర ఏ సమాచారమున్నా మాకు అందించండి. అన్నీ కలిపే మనం సమగ్రంగా పూర్తిస్థాయి నివేదిక తెప్పించుకుని ఆ కుటుంబాలను ఆదుకుందామని చెప్పి మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

جناب محمد علی شبیر (Sri Mohd.Ali Shabbir): محترم منسٹر جناب ہرش راؤ صاحب نے ابھی جو کہا، میں ان کا شکریہ ادا کرتا ہوں کہ انہوں نے کہا کہ جتنے بھی نام ہیں بھیجئے، میں ان کو include کرتا ہوں بول کر وعدہ کر رہے ہیں، بہت ہی اچھی بات ہے کیونکہ politics سے above ہوکر، ان لوگوں کے لئے جو شہید ہوئے ہیں، لیکن جی او میں صحیح کیجئے کیونکہ Cabinet Meeting میں briefing میں ہم نے جو پیپر میں پڑھا، 1969 سے وہاں کے جتنے بھی لوگ امر ویر ہیں، ان لوگوں کو شہیدوں کا درجہ دیا جائے گا۔ جی او میں clearly mentioned ہے، 2009 کے بعد جو اپنی جانیں کھوئے ہیں، انہیں کو دیا جائے گا تو جی او میں آپ کو change کرنا پڑے گا، یہ جی او کو Cabinet کا جو Resolution ہے، جی او میں تھوڑا الگ ہے، اس کا تھوڑا clarification کر کے دیں گے تو واجبی ہوگا۔

جناب محمد محمود علی (Sri Mohd.Mahmood Ali): ہمارے ایم ایل سی شبیر علی صاحب جو بات بتا رہے ہیں، یقیناً اگر جی او میں کوئی بات ہے تو تبدیلی لائیں گے، اسے change کریں گے، 1969 کے لوگوں کو بھی دیا جائے گا۔

మిస్టర్ ఛైర్మన్ ః సభ్యుల కోరికమేరకు ప్రశ్న నెంబర్. 173 (54)ను పోస్టుపోన్ చేస్తున్నాము.

## మద్యం షాపులకు అనుమతులు

ప్రశ్న నెం.50 (57)

శ్రీ ఎం.ఎస్.ప్రభాకర్ రావు, ఎం.ఎల్.సి

గౌరవనీయులైన మద్య నిషేధం, ఆబ్కారీ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ఓపెన్ బార్లుగా మారిన మద్యం దుకాణాలు స్థానిక నివాసితులకు ముఖ్యంగా స్త్రీలు, పిల్లలకు ఇబ్బందులు కలిగిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అనుమతులను ఇచ్చేటప్పుడు మార్గదర్శకాలను సరైన రీతిలో పరిశీలించలేదన్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన మద్య నిషేధం, ఆబ్కారీ శాఖ మంత్రి
(శ్రీ టి.పద్మారావు)

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎం.ఎస్.ప్రభాకర్ రావు ః (స్థానిక సంస్థలు) అధ్యక్షా, మంత్రిగారు అసలు ఇది ఉత్పన్నం కాదు. దానికి సంబంధమే లేదు అనడం చాలా బాధాకరం. ఈరోజు సిటీలో విచ్చలవిడిగా వైన్ షాప్స్ వచ్చేసినాయి. ఎక్సైజ్‌వాళ్ళ గైడ్‌లైన్స్‌కి విరుద్ధంగా ఎన్నో షాప్స్ కూడా రావడం జరిగింది. గైడ్‌లైన్స్ ప్రకారం టెంపుల్స్, మశీదు, స్కూల్స్‌కు వంద మీటర్ల దూరంలో ఎలాంటి వైన్ షాపు ఉండకూడదు. అయితే ఈరోజు ఏమవుతోందంటే వైన్‌షాపు ఎదురుగానే స్కూలు ఉంటోంది. వాళ్ళకి ఎగ్జెంప్షన్ ఎట్లా ఇచ్చినారో నాకు తెలియదు. ఎందుకంటే ఆ పాఠశాల ఎదురుగా రోడ్డు డివైడర్ ఉంది, రోడ్డు డివైడర్‌కి అవతలి ప్రక్కన వైన్ షాప్ ఉంది కాబట్టి ఇది 100 మీటర్ల పరిధిలోకి రాదు కాబట్టి, ఇది మాకు వర్తించదు కాబట్టి మేము ఇక్కడ వైన్‌షాపు పెట్టవచ్చని చెప్పి అక్కడ వైన్ షాపు పెడుతున్నారు. స్కూలు ఎదురుగా ఉంటే పిల్లలపై ఎంత ప్రభావం పడుతుందో ఒక్కసారి మీరు ఆలోచన చేయాల్సిన అవసరముంది. దీనికి చట్టంలో మార్పులు, చేర్పులు ఏమైనా చేస్తారా? లేదంటే ఈ రోడ్డు డివైడర్‌ను ఆసరాగా పెట్టుకుని స్కూలు ముందు కానీ, మశీదుల ముందు కానీ, దేవాలయాల ముందు కానీ ఇలా విచ్చలవిడిగా వైన్‌షాపులు వస్తే దాని ప్రభావం సమాజంమీదపడడం మంచి పరిణామం కాదని నా అభిప్రాయం.

Sri Syed Altaf Hyder Razvi - Assembly Constituency

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): صاحب! ان wine shops کے بارے میں a couple of things I want to add to it. حیدرآباد میں surrounding areas جتنے urban areas ہیں، اس میں ہر روڈ پر کم سے کم ایک wine shop ہے صاحب۔ جس طریقے سے پرچار کر صاحب بول رہے تھے کہ ابھی شہر کا ماحول ایسا ہو گیا ہے کہ Now you find so many cases rising as far as drunken driving is concerned, اور ہر wine shop کے بازو آپ شام کے وقت دیکھئے صاحب، personally میں کئی جگہوں پر دیکھا ہوں کہ ادھر ہی بیٹھ کر، ادھر ہی بازو ایک shutter provide کر کے ادھر ہی پلا رہے ہیں۔ ابھی پورا شہر کا ماحول اس سے خراب ہو رہا ہے۔ اس میں کئی issues ہیں تو میں آپ کے ذریعہ منسٹر صاحب سے کہنا چاہوں گا کہ جو licences دئے گئے ہیں، جتنے شہر کے اندر ہیں، ان کو ایک بار آپ review کیجئے۔ ہم writing میں specific complaints بھی دے رہے ہیں۔ These shops are opened near hospitals, near religious places, schools, educational institutions, ان تمام چیزوں کے جو norms ہیں کہ 100 میٹرس کا جیسا کہا جا رہا تھا، it is not being followed. Sir, it is only on the paper. میں شہر میں کئی جگہوں پر بتا سکتا ہوں کہ either closer to wine shops schools یا پھر ادھر Medical Shops ہیں اور ادھر wine shops ہیں، کیا ہے صاحب شہر کا ماحول اتنا خراب ہو جا رہا ہے تو اس کو there has to be some strict guidelines کو آپ implement strictly کیجئے صاحب۔ Implementation is more important. اور toddy compounds بھی آپ شہر میں شروع کر رہے ہیں۔ I do not see any reasons اس پر بھی ایک بار review کیجئے صاحب۔ جہاں پر surrounding میں اس کا growth ہو رہا ہے تو اس کے trees ہیں اور ادھر fine, یہاں پر شہر میں کچھ بھی نہیں ہے۔

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్) హైదరాబాద్ మహానగరం. విశ్వనగరంగా రూపకల్పన జరుగుతోంది. కాబట్టి మద్యపాన నిషేధం ఉన్న సందర్భంగా కూడా కొన్ని దుకాణాలు ప్రారంభించిండ్రు. ఆ ప్రారంభించడానికి కొన్ని మార్గదర్శక సూత్రాలున్నవి. ఆ సూత్రాలను డీవియేట్ చేస్తూ మినహాయింపు చేసి ఎవరిచ్చిండ్రు పర్మిషన్. కాబట్టి ఆ పర్మిషన్‌ను ఏ ప్రభుత్వంలో ఎవరు ఇచ్చిండ్రో చెప్పవలసిందిగా నిర్దిష్టంగా మా మంత్రిగారి దగ్గర్నుంచి కోరుతున్నాము. అటువంటి పర్మిషన్లు మా ప్రభుత్వంలో ఇవ్వరని మా నమ్మకం. ఓపెన్‌బార్లు చేసినటువంటిది ఎవరనేది మా మంత్రిగారు నిర్దిష్టంగా చెప్పాలి.

శ్రీ అరికెల నర్సారెడ్డి : 100 మీటర్ల దూరంలో ఉండాలని దీన్లో ఉంది. సంతోషం. ఏం చేస్తున్నారంటే లెఫ్ట్‌సైడ్ బార్ ఉంటుంది. రైట్ సైడ్ స్కూలు, గుడి ఉంటాయి. దానికీ, దీనికీ 10 మీటర్లు కూడా ఉండదు. వీళ్ళేంచేస్తున్నారంటే యుటర్న్ వస్తుంది కదా అక్కడ్నుంచి 100 మీటర్లు తీసుకుంటున్నారు. ఆ యుటర్న్ ఉన్న దాకా కొలుచుకొని వస్తే 100 మీటర్లవుతుంది. లెఫ్ట్ సైడు బార్, రైట్ సైడు గుడి, బడి ఇంప్లిమెంట్ కాకూడదు. మీటర్లు ఖచ్చితంగా చూడాలి. వీళ్ళేం చేస్తున్నారంటే యుటర్న్ లెక్కలోకి తీసుకొని చేసేసి దానిని మిస్‌లీడ్ చేస్తున్నారు. గవర్నమెంట్ ఇచ్చిన జీ.ఓను మిస్‌లీడ్ చేస్తున్నారనేది నా భావన. అటువంటివి రెక్టిఫై చేయాలని నేను కోరుతున్నాను.

1.20 ప. శ్రీ టి. పద్మారావు : (సికింద్రాబాద్) అధ్యక్షా, ఈ రీటైల్ వైన్స్, బార్స్‌కు సంబంధించి ప్రభుత్వ ఎక్సైజు డిపార్టుమెంటు నుంచి కొన్ని నామ్స్ ఉంటాయి. రూల్‌నెం. 20 ఏ.పి.ఎస్.ఎ. గ్రాంటు నిబంధన ప్రకారం మద్యం దుకాణాలు ఎక్కడైతే నోటిఫై చేయబడినాయో, వాటికి గుడి, బడి, హాస్పిటల్, మొదలైన వాటికి నూరు కిలోమీటర్ల దూరంలోను, మరియు జాతీయ రహదారుల నుంచి 50.మీ. దూరంలో ఏర్పాటు చేసుకోవాలనే నామ్స్ ఉన్నాయి. మా గౌరవ సభ్యులు అడిగిన అంశాలు అన్నింటికీ జవాబులు చెపుతున్నాను. ఎక్కడైతే 500 జనాభా కంటే ఎక్కువగా ఉంటారో, ఆ మద్యం షాపు ప్రక్కనే వినియోగదారులు మద్యం సేవించుట కొర్కై పర్మిట్ రూముల కొరకు లైసెన్సులు ఇవ్వడం జరిగింది. షాపు ప్రక్కనే డ్రింక్ చేస్తున్నారని, గౌరవ సభ్యులు అన్నారు. ఆ షాపులకు మద్యం సేవించుట కొరకు పర్మిట్ రూముల విస్తీర్ణం కనీసం 15 స్క్వేర్ మీటర్లు ఉండాలనేది నామ్స్‌లో ఉన్నాయి. అలాగే, పర్మిట్ రూములు, అదనపు సౌకర్యాలు, వాష్ బేసిన్‌లు, త్రాగునీరు మొదలైనవన్నీ అందులో ఉండాలి. ఎవరైనా మద్యం దుకాణదారులు కల్తీకి పాల్పడినా, సుంకం చెల్లించకుండా మద్యం అమ్మినట్లయినా వారి లైసెన్సులు రద్దు చేయబడతాయి. అది న్యాయస్థానంలో ఋజువైనట్లయితే, వారికి కనీసం 6 నెలల నుండి 5 సంవత్సరముల వరకు శిక్ష మరియు రూ.5,000ల నుండి రూ.1,00,000ల వరకూ జరిమానా కూడా విధించడం జరుగుతుంది. అధ్యక్షా, మద్యం దుకాణాల లైసెన్సును జాతీయ ప్రక్రియలో నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తున్నాం. అలా పాటించని వారిపై 01-04-2014 నుండి 31-10-2014 వరకూ 68 కేసులు, ఎం.ఆర్.పి. ధర ఉల్లంఘించిన వారిపై 20 కేసులు విడివిడిగా మద్యం విక్రయించిన దుకాణదారులకు, మరియు ఇతర ఉల్లంఘన దారులపై సుమారు 201 కేసులు నమోదు చేయబడినాయి. ఈ రిటైల్ వైన్స్ ఏవైతే ఉన్నాయో, అందులో 21 సంవత్సరముల వయస్సు కంటే తక్కువ ఉన్న వారికి మద్యం అమ్మకూడదనేవి నామ్స్‌లో ఉన్నాయి. జూన్, 2వ తారీఖున ఈ రాష్ట్రం ఏర్పడినప్పుడు సమయం లేనందువలన నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వం గతంలో ఏవైతే బార్లు, వైన్ల షాపులు ఉన్నాయో వాటిని తిరిగి రెన్యువల్ చేయడం జరిగింది. ఇది ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత క్రొత్తగా అలాట్‌మెంట్లు కానీ, ఒక్క వైన్, బార్ షాపుకు కూడా ఈ ప్రభుత్వం నూతనంగా ఏమీ అలాట్ చేయలేదు. గత ప్రభుత్వాలు ఇచ్చిన లైసెన్సుల ప్రకారం ప్రార్థనా స్థలాలలోను, పాఠశాలల్లోను, ఆసుపత్రుల దగ్గర 100 కి.మీ.లకు లోబడి ఉంటే అటువంటి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురండి. అధ్యక్షా, ఒకవేళ మేము ఇప్పుడు ఈ షాపులకు సంబంధించి ఏమైనా చర్యలు చేపడితే, వారు చట్టపరంగా కోర్టుకు వెళ్ళే అవకాశం ఉంది కాబట్టి, వచ్చే నూతన అబ్కారీ విధానానికి సంబంధించి ఎప్పుడైతే ప్రకటన చేయడం జరుగుతుందో, అప్పుడు వీటికి సంబంధించి నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుంది. ఆ నోటిఫికేషన్‌లో ఈ మద్యం బార్లు, దుకాణాలు ఏవైనా ఉంటే, వాటిని ఖచ్చితంగా తీసివేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర రావు : అధ్యక్షా, పర్మిట్ రూమ్సుకు లైసెన్సులు ఇవ్వడం వలన వారందరూ రోడ్లపైనే త్రాగుతున్నారు. వారు గదిలో త్రాగితే ఏమీ అభ్యంతరం లేదు. వారందరూ దర్జాగా త్రాగి రోడ్ల మీదకు రావడం వలన మహిళలు, పిల్లల మీద చాలా ప్రభావం పడుతోంది. వీటి కోసం ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా? ఈ పర్మిట్ రూముల లైసెన్సును రద్దు చేయడానికి ప్రస్తుత కాలానికి, రాబోయే కాలంలో వీటిని రద్దు చేయడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తోందా? వైన్‌షాపులు ఉదయం 6.00 గంటలకే ప్రారంభమవుతున్నాయి. ఎక్కువ శాతం లేబర్ క్లాసు అంతా

ఉదయమే ఆ షాపుల దగ్గరకు చేరుకుని ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అటువంటి షాపులకు సంబంధించి ఏ విధమైన చర్యలు తీసుకుంటారో గౌరవ మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. పద్మారావు : అధ్యక్షా, ఎక్కడైతే రీటైల్ షాపులు ఉన్నాయో, అక్కడ రోడ్లపైన త్రాగడం జరుగుతోందని ప్రభుత్వ పరంగా రూ.2 లక్షలు ఆ షాపులపైన ఛార్జి చేసి, పర్మిట్ రూములను ఏర్పాటు చేయడం జరిగింది. అంటే, ఈ షాపులలో కొనుక్కునే మద్యాన్ని ఆ ప్రక్కన ఉన్న పర్మిట్ రూములలో త్రాగే వారికి అనుకూలంగా ఉండడం వలన మిగిలిన వారు ఇబ్బందులకు గురికారు. ఎక్సైజ్ రూల్ ప్రకారం ఏ బార్ అయినా, రిటైల్ వైన్ షాపు అయినా ఉదయం 10.00 గంటల నుంచి మొదలు పెట్టాలి. అంతకన్నా ముందే ఓపెన్ చేస్తే, అటువంటి షాపులను మా దృష్టికి తీసుకురండి. తక్షణమే వాటి లైసెన్సులను రద్దు చేసేవిధంగా తగిన చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ ఛైర్మన్ : ప్రశ్న నెం. 175 సభ్యుల కోరికమేరకు వాయిదా వేస్తూ, ప్రశ్న నెం. 107ను సభ్యులు కొనసాగించండి.

## రాజీవ్ రహదారిపై టోల్‌టాక్స్ వసూలు

ప్రశ్న నెం. 107 (59)

శ్రీ టి. సంతోష్ కుమార్, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా;

(అ) రాజీవ్ రహదారి అభివృద్ధిలో భాగంగా కల్వర్ట్‌లు, రోడ్ ఫెన్సింగ్ వాల్స్ నిర్మాణం, మొదలైన వాటిని చేపట్టిన విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు పనులు ఇంకా పురోగతిలో ఉన్నప్పటికి రహదారి సుంకాన్ని వసూలు చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయితే, ఈ విషయంలో తీసుకొనే చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి తరపున ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి (శ్రీ టి. పద్మారావు)

(అ) అవునండీ.

(ఆ) 206.178 కిలోమీటర్లకు గాను 190.194 కిలోమీటర్ల మేర 4 లైన్లను రాయితీదారు పూర్తి చేశారు. పూర్తిచేసినట్లుగా ప్రభుత్వం తాత్కాలిక ధృవపత్రాన్ని జారీ చేసిన తరువాత, పూర్తి చేసిన 190.194 కిలోమీటర్ల భాగానికి రహదారి సుంకాన్ని వసూలు చేస్తున్నారు.

(ఇ) రాయితీ ఒడంబడిక యొక్క 14.4 ఖండం ప్రకారం మిగిలిన పూర్తికాని కల్వర్టర్లు, ఫెన్సింగు పనులు మొదలైన ఇతర పనులను పంచ్ లిస్ట్ క్రింద ఉంచడమయింది. పంచ్ లిస్ట్ పనులు పురోగతిలో ఉన్నాయి. భూసేకరణ పనులు పూర్తయిన తర్వాత, రైల్వేల నుండి ఇతర క్లియరెన్సులు పొందిన తరువాత ఆ పనులను పూర్తి చేయడమవుతుంది.

శ్రీ టి. సంతోష్‌కుమార్ : (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, హైదరాబాదు, కరీంనగర్, రామగుండం రోడ్డుకు రాజీవ్ రహదారి అని పేరు పెట్టారు. కానీ, అది ప్రమాదాలకు కారణమై, చాలా మంది మృత్యువుకు దారితీస్తోంది. ఎందుకంటే, రేషియో ప్రకారం గంటకు 100కి.మీ. రోడ్డు డిజైన్ చేయబడింది. కానీ, వి.ఐ.పి వెహికల్స్, కొందరు యువకులు, సుమారు 140కి.మీ., 160 కి.మీ.ల వేగంతో వాహనాల మీద వెడుతున్నారు. కాబట్టి, ఈ ట్రాఫిక్ సెన్స్ లేక, రోడ్డు సేఫ్టీ సిగ్నల్స్ లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక ఆటోలైతే రోజుకు ఒక యాక్సిడెంట్ జరుగుతోంది. హైదరాబాదు, కరీంనగర్, రామగుండం వరకూ రోజూ ఒక యాక్సిడెంట్ జరుగుతోంది. ఆ రహదారిపైన యాక్సిడెంట్లు అయినప్పుడు క్షతగాత్రులను రక్షించడానికి మన దేశంలో లేదు కానీ, అమెరికాలో అయితే, యాక్సిడెంటు అయిన వ్యక్తిని రక్షించి, వారికి ట్రీట్‌మెంట్ ఇచ్చాక, వారి వివరాలను తీసుకోవడం జరుగుతుంది. కానీ, మన దగ్గర పరిస్థితి ఎలా ఉందంటే, ఈ మధ్య 10 రోజుల క్రితం ఒక వ్యక్తికి స్కూటర్‌పైన యాక్సిడెంట్ అయింది. అతని దగ్గర డబ్బులు లేవు. వారి పిల్లలకు మెసేజ్ వస్తే, వారు వెంటనే సంఘటనా స్థలానికి వెళ్ళి అక్కడ నుంచి నాకు ఫోన్ చేశారు. అంకుల్, మా దగ్గర డబ్బులు లేకపోవడంతో ఆసుపత్రిలో కేసు టేకప్ చేయడం లేదని అన్నారు. కాబట్టి, అధ్యక్షా, జాతీయ రహదారి సంఖ్య 8 లో ఈరోజు నేను టీ.వి.లో చూశాను, అక్కడ కాష్‌లెస్ ట్రీట్‌మెంట్ అంటే రూ.30,000ల వరకూ ప్రభుత్వమే భరిస్తూ, బంధువులు లేకున్నా, ఎటువంటి ఆధారాలు లేకున్నా, అతనికి ట్రీట్‌మెంట్ చేసే ఆలోచన కేంద్రంలో ఏదైతే ఉందో, దానిని ఈ రాజీవ్ రహదారికి కూడా వర్తింపచేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే, ఇప్పుడు మంత్రిగారు చెప్పినట్లుగా ఈ హైవేలకు సంబంధించి చాలా లొసుగులు, లోపాలు ఉన్నాయి. గత ప్రభుత్వం శాసనమండలి ద్వారా గౌరవ సభ్యులు శ్రీ టి. భానుప్రసాదరావుగారి అధ్యక్షతన ఒక హౌస్ కమిటీని ఫాం చేయడం జరిగింది. వారు దానిని సర్వే చేసి, ఒక నివేదికను కూడా సభకు అందించారు. గౌరవ మంత్రిగారు దానిని కూడా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి: అధ్యక్షా, శాసన మండలి ఒక కమిటీని వేసిన మాట వాస్తవమే. ఆ కమిటీ అన్ని అంశాలను కూలంకషంగా పరిశీలన చేసి నివేదిక ఇచ్చిన మాట వాస్తవమే. దానిపైన యాక్షన్ టేకెన్ రిపోర్టు ఇచ్చి దాదాపు 9 నెలలు అయిపోయింది. కానీ, ఆ యాక్షన్ టేకెన్ రిపోర్టు ఇంతవరకూ సభ ముందుకు రాలేదు. ఆ రిపోర్టును ఎప్పటిలోగా ఈ సభముందు పెడతారో గౌరవ మంత్రిగారు తెలియజేయాలి.

శ్రీ బి. వెంకట్రావు : (నామినేటెడ్) అధ్యక్షా, రాజీవ్ రహదారి పైన హౌజ్ కమిటీ రిపోర్టు ఇచ్చి 9 నెలలు అయింది. దాని మీద గత ప్రభుత్వం ఇంతవరకూ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ ప్రభుత్వమైనా దానిమీద చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాం. అంతేగాకుండా, రోడ్ల నిర్మాణం పూర్తికాకుండానే టోల్‌టాక్స్ వసూలు చేసుకోవడానికి గత ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది. ఇది చాలా విచారించతగ్గ విషయం. కరీంనగర్ జిల్లా గోదావరిఖని దగ్గర గోదావరి నదికి ఇవతలగా ఒక ఫ్లై ఓవర్ నిర్మాణం ఇటీవలే ప్రారంభించారు. ఈ టోల్‌టాక్సును దాదాపు ఆరు నెలల నుంచి వసూలు చేస్తున్నారు. ఆ ఫ్లై ఓవర్‌ని ప్రారంభించింది ఈ టోల్‌టాక్సు వసూలు మొదలు పెట్టిన తరువాత చేశారు. ఇప్పటికి సగం కూడా నిర్మాణం కాలేదు. దానిమూలాన రోజూ చాలామంది ఇబ్బందులు పడుతూ, చాలాదూరం తిరిగి వెళ్ళవలసి వస్తోంది. ఆ నిర్మాణం త్వరగా పూర్తయ్యేట్లు చూడాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. దానికి దగ్గరగా ఉండే టోల్‌గేట్ పాయింట్ దగ్గర టోల్‌గేటు వాళ్లు డబ్బులు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే, సరైన రోడ్లు, సరైన సౌకర్యాలు లేకుండా టోల్‌టాక్సు వసూలు చేయడం కరెక్టు కాదు. కనీసం ఆ ఒక్క పాయింట్ దగ్గరైనా టోల్‌గేట్ వసూలు చేయకుండా టెర్మినేట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర రావు : అధ్యక్షా, గతంలోనే ఈ రాజీవ్ రహదారిపైన ఎన్నో విమర్శలు వచ్చాయి. దీనికి ఇనీషియల్ కాస్ట్ సుమారు రూ.735 కోట్లు కాగా, దానిని ఆలస్యం చేస్తూ, ఈ రోజుకు రూ.1,358.19కోట్లు ఆ ప్రాజెక్టుకు ఖర్చు పెట్టడం జరిగింది. దీనిపైన కమిటీవారు కూడా ఎన్నోసార్లు వెళ్ళి ఆ ప్రాంతాలను పరిశీలించారు. ఈ రహదారిపైన సుమారు 390 మలుపులు ఉన్నాయి. ఇందులో 110 మలుపులు సబ్‌స్టాండెడ్‌గా ఉన్నాయని చెప్పడం జరిగింది. వీటివలన చాలా యాక్సిడెంట్లు అవుతున్నాయి. ఈ రహదారికి ప్రక్కన షామీర్‌పేట పోలీస్ స్టేషన్లో సుమారు 70 పైన డెత్‌కేసులు ఉన్నాయి. దీని సర్వీసు రోడ్డు కూడా 7 మీ. విడ్త్, గైడ్‌లైన్స్ ప్రకారం ఉండాలంటే, కాంట్రాక్టర్లు అక్కడ చేసింది కేవలం 3.5 మీ. విడ్త్ చేయడం జరిగింది. అంటే, ఇందులో గైడ్‌లైన్స్‌కు వ్యతిరేకంగా కాంట్రాక్టర్లు ఈ రహదారిని నిర్మించారు. దీనిపై మన కమిటీ ప్రభుత్వానికి సిఫారసు కూడా చేసింది. ఎప్పుడు వీటిమీద చర్యలు తీసుకుంటారో మంత్రిగారు తెలియజేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, హైదరాబాదు నుంచి కరీంనగర్‌కు ఉన్న రహదారి మార్గం ఒకటే. దానిని అభివృద్ధి పరచాలనే సంకల్పంతో ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు ద్వారా లోన్ తీసుకుని దానిని ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటివరకూ నత్తనడక నడుస్తున్న విషయం వాస్తవమేనా, కాదా? ఈ రహదారిపైన రెండు చోట్ల అంటే, దుద్దెడ, రేణిగుంట దగ్గర టోల్ టాక్సులు ఉన్నాయి. అసలు టోల్‌టాక్సును ఎందుకు వసూలు చేస్తారంటే, తమ వాహనాలు స్పీడుగా వెళ్ళాలి, వారికి రక్షణ ఉండాలనే దృక్పథంతో టోల్‌టాక్స్ చెల్లిస్తాము. కానీ, దురదృష్టం ఏమిటంటే, టోల్ టాక్స్ పాయింట్ ఎక్కడైతే ఉందో, దాని ప్రక్కనే దుద్దెడ గ్రామంలో ఒకే ఒక్క పాయింటులోనే రోడ్డు ఉన్నది, అక్కడ నాలుగు రోడ్ల విస్తరణ జరగలేదు. అందులోనే ఎన్నో అవకతవకలు, యాక్సిడెంట్లు జరిగిన ఉదంతాలు చాలా ఉన్నాయి కాబట్టి, అవి జరగకుండా ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? రేణిగుంటలో కూడా నాలుగు రోడ్లు లేకుండా, కేవలం రెండు రోడ్లు ఉన్నప్పటికీ అక్కడ టోల్‌టాక్సు పెట్టడానికి అనుమతి ఎలా ఇచ్చారు? అసలు ఈ టోల్‌టాక్సులు పెట్టడం ఎంతవరకు సమంజసం? వాటికి సంబంధించి ప్రభుత్వం ఏమైనా పునరాలోచన చేస్తుందా, లేదా? ఎందుకంటే, ఈ రోడ్డు మీద ముఖ్యమంత్రి మరియు భారీ నీటిపారుదల శాఖా మంత్రి నియోజక వర్గాలు ఇద్దరివీ ఈ రోడ్డుపైనే ఉన్నాయి కాబట్టి, అందుకొరకు వీటిని పునరాలోచన చేసి, నాలుగు రోడ్లు పూర్తయితే తప్ప ఈ టోల్‌టాక్సును వసూలు చేయకుండా ఏమైనా చర్యలు తీసుకుంటారా అని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. భానుప్రసాద రావు : (స్థానిక సంస్థలు) అధ్యక్షా, హైదరాబాదు – కరీంనగర్ రాజీవ్ రహదారికి సంబంధించి గతంలో ఒక హౌజ్ కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ రిపోర్టును ఈ సభ ముందు పెట్టడం జరిగింది. అయితే, ఈ హౌజ్ కమిటీ రిపోర్టు ఇచ్చిన తరువాత ఇందులో దాదాపు 22 వయలేషన్లు, అగ్రిమెంటును వయలేట్ చేస్తున్న కండిషన్లు అన్నీ చెప్పినప్పటికీ కూడా ఆ కండీషన్లను ఫుల్‌ఫిల్ చేయకుండానే, వారికి, ప్రభుత్వానికి మధ్య అగ్రిమెంటులో జరిగిన పాయింట్లను, కమిటీ చూపించిన పాయింట్లను కన్సిడర్ చేయకుండా, వాటన్నింటినీ రెక్టిఫై చేయకుండా, అప్పటి ప్రభుత్వం రాత్రికి రాత్రే జీవో ఇవ్వవలసిన అవసరం ఏం వచ్చిందో తెలియదు కానీ, ఒక జీవో ఇష్యూ చేస్తూ వారిని టోల్‌టాక్సు వసూలు చేసుకోమని

చెప్పిన విషయం వచ్చింది. అయితే, ఈ రోజుకి కమిటీ రికమెండ్ చేసినట్లుగా చిన్న చిన్న పాయింట్లు అనగా సైన్ బోర్డులు సరిగ్గా పెట్టలేదనే విషయం చెప్పినా, ఈ రోజు వరకూ ఆ సైన్‌బోర్డులు పెట్టే ప్రయత్నం చేయలేదు. దానివలన కూడా యాక్సిడెంట్లు బాగా జరుగుతున్నాయి. కమిటీ సిఫారసు చేసినట్లుగా ఎక్కడైతే పియుపిలు అవసరం లేదో, అటువంటి వాటిని తీసేశారు. అవసరమని చెప్పినచోట పెట్టలేదు. ఏ ఏ ప్రాంతాలలో ఏమేమి అవసరమో అనగా ఫలానా ప్రాంతంలో ఫ్లై ఓవర్లు అవసరం, ఇక్కడ పియుపిలు అవసరమని చెప్పామో, ఎక్కడా ఒక్క చోట కూడా అవి కట్టలేదు. కొన్ని చోట్ల అన్నీ ఎత్తేశారు. అసలు ఈ టోల్‌టాక్సును ఏ విధంగా కలెక్ట్ చేస్తున్నారు? ఇప్పటివరకూ అక్కడ సర్వీసు రోడ్లు పూర్తి చేయలేదు. అలాగే, ప్లాంటేషన్లు, సిగ్నల్ వ్యవస్థ మొదలైనవి ఏమీ లేకుండా టోల్‌టాక్సు కలెక్ట్ చేయడం, అగ్రిమెంటు ప్రకారం కూడా ఇది కరెక్ట్ కాదు. దయచేసి మంత్రిగారిని కోరేదేమిటంటే, ఇవన్నీ పూర్తి చేసేంతవరకూ ఆ టోల్‌టాక్సును ఆపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. పద్మారావు : అధ్యక్షా, ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం క్రింద ఆంధ్రప్రదేశ్‌లో 28.200 కి.మీ.ల నుండి 235.058 కి.మీ.ల నాలుగు వరుసల హైదరాబాదు, కరీంనగర్, రామగుండం రోడ్డు ఎస్.హెచ్–1, డిజైన్ నిర్మాణం, ఆర్థిక నిర్వహణ అమలు అంశాల పనిని 20-08-2010వ తేదీన రాయితీ ఒప్పందం సి.ఎ.నెం.02/బిపిపి/ఎండి ఏపిఆర్‌డిసి 2010, 2011 ద్వారా గుత్తేదారు అయిన మెస్సర్స్ ఎస్.కె.ఆర్. రోడ్‌వేస్ లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. ఇది పిపిపి విధానంలో చేపట్టిన ముఖ్యమైన ప్రాజెక్టులలో ఇది ఒకటి. 207 కి.మీ. పొడవుకు ప్రాజెక్టు అంచనా వ్యయం మొత్తం రూ.1,358.19కోట్లుగా ఉంది. రూ.450కోట్ల మొత్తాన్ని టిపిసిసిలలో 33.40శాతం వయబులిటీ గ్యాప్ ఫండింగ్‌గా అంగీకరించడమైనది. రూ.271.64 కోట్ల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. 30-05-2014వ తేదీన తాత్కాలిక సమాప్తి ధృవ పత్రాన్ని వాణిజ్య నిర్వహణ తేదీగా అని పిలిచి, జారీచేయడం జరిగింది. గుత్తేదారు మొత్తం 2,006.178కి.మీ. పొడవు పూర్తయిన 190.194 కి.మీ. నిడివికి గాను నియమాలలోని 27వ నిబంధనల క్రింద 1-6-2014వ తేదీన టోల్‌వసూలు చేయడం ప్రారంభించారు. అయితే, రాయితీ ఒప్పందంలోని 10.3 నిబంధన ప్రకారం తాత్కాలిక ధృవపత్రం జారీ చేయడమనేది గుత్తేదారు మంజూరు చేయనట్టి స్థలంలో ఏదేని భాగానికి ప్రవేశ సౌలభ్యం ఖాళీగా ఉందనే కారణంతో లేదా అందుకు సంబంధించి ప్రవేశ సౌలభ్యాన్ని జాప్యం చేశారు, లేదా నిరాకరించారు అనే కారణంతో, పరీక్షల తేదీ నాటికి సందేహాన్ని నివృత్తి చేయడానికి దారి అప్పుకోసం అన్ని భూములపై నిర్మాణ పనులకు సంబంధించి నిర్దేశిత తేదీ నుంచి 270 రోజులలోపు చేయాలని స్పష్టంగా అంగీకరించడమైనది. అంతేగాక, 14.8 నిబంధనల ప్రకారం గుత్తేదారు అభ్యర్థనపై ఒక స్వతంత్ర ఇంజనీరుతో పరీక్షలు చేయించి, అవి విజయవంతమై కొన్ని పనుల ద్వారా రహదారి ప్రాజెక్టును సురక్షితంగా, విశ్వసనీయంగా వాణిజ్య నిర్వహణలో ఉంచగలిగేందుకు సంబంధించిన కొన్ని విషయాలు మిగిలి ఉండి, ఇంకా పూర్తి కానట్లయితే, షెడ్యూల్– జెలో నిర్ణయించిన నమూనాలో తాత్కాలిక సమాప్తి ధృవపత్రాన్ని జారీచేయాలి. అట్టి సందర్భంలో దాని స్వతంత్ర ఇంజనీర్ గుత్తేదారు దీనిని పంచ్ లిస్టు అంటారు, ఉమ్మడిగా సంతకం చేసి, మిగిలి ఉన్న అంశాల జాబితాను జతపరచాలి. అయితే, స్వతంత్ర ఇంజనీరు అందుకు సంబంధించిన పని సమాప్తిలో జాప్యాన్ని ప్రభుత్వానికి ప్రతిపాదిస్తూ, మిగిలిన ఏదేని పని అసంపూర్తిగా ఉన్నదనే కారణం చేత, తాత్కాలిక ధృవపత్రాన్ని నిలిపి ఉంచరాదు. అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన సప్లిమెంటరీ క్రింద కొన్ని ప్రశ్నలు అడిగారు, బిఓటి క్రింద చేపట్టిన ప్రాజెక్టు కావున టోల్‌టాక్సు మాఫీ చేసే అవకాశం లేదు. కాంట్రాక్టరు దాదాపు రూ.900కోట్లు ఖర్చు పెట్టారు. అది తిరిగి టోల్‌టాక్సు రూపంలో వసూలు చేయడానికి అనుమతి ఇవ్వడం జరిగింది. సర్వీసు రూల్సు విస్తరిస్తే, పూర్తికాని వాటికి వివరణ ఇవ్వడం జరిగింది. అందుకు సంబంధించి బైపాస్‌ను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు 12 గ్రామాలను, పట్టణాలను గుర్తించడం జరిగింది. అధ్యక్షా, నియమాల ప్రకారం రహదారి విస్తరణ కొరకు పనులను చేపట్టడం వలన అన్ని భద్రతాపరమైన సదుపాయాలు చేపట్టలేకపోయాము. పై రహదారి నిపుణులతో మా ప్రభుత్వం పరిశీలించి, తగు ప్రతిపాదనలు ఇవ్వడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు వీటికి గాను సుమారు రూ.750కోట్లు కేటాయించడం జరిగింది. పై చర్యల ద్వారా ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చని గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతోంది.

1.40 మ. శ్రీ కొంపల్లి యాదవరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు చాలా ఎలాబరేట్‌గా జవాబిచ్చారు కానీ ఒకవేళ రిపోర్టులో ఉన్న సిఫార్సులను చూసినట్లయితే వారిచ్చిన సమాధానానికి కొన్ని ఛ్స్టెట్చఛీజ్చీజ్ఞ్షటఉన్నాయి. మరి డిపార్టుమెంటు వారు దేనికి ఏ సమాధానం చెబుతారో అర్థం కావడం లేదు. ఈ నివేదికలో చాలా

కేటగారికల్‌గా రికమెండేషన్లలో ఉన్నది ఏమిటంటే, స్వతంత్ర ఇంజనీర్ల పాత్రనే లేదని ఖచ్చితంగా ఉంది. ఈరోజు దానికి విరుద్ధంగా స్టేట్‌మెంట్ రావడం జరుగుతోంది. కాబట్టి ఇటువంటి నివేదికలపైన కూడా ప్రభుత్వం సీరియస్‌గా స్పందించి, సిఫార్సులను డీప్‌గా స్టడీ చేసి చర్యలు తీసుకోవడం ప్రారంభించకపోతే భవిష్యత్తులో ఇటువంటి ప్రతిపాదనలు ఏవి వచ్చినా వృథా అవుతుంది. ఈసారి భారీఎత్తున రోడ్లను నిర్మించుకోవడానికి నిధులను కేటాయించుకున్నాము. ఇటువంటి అవకతవకలతో నిర్మించుకుంటే ఏమి లాభం? కాబట్టి మంత్రిగారు తక్షణమే ఒక రెవ్యూ కమిటీని నియమించాలి. అసలు మొదటగా వారిని ఈ రిపోర్టును చదవమనండి. అవసరమైతే మన సభ్యులను కమిటీలో జీతౌజాత్ఫీ చేయమనండి.

శ్రీ టి.భానుప్రసాద రావు: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చెబుతూ 12 గ్రామాలలో బైపాస్ పై నిర్ణయం తీసుకోవడం జరిగిందని చెప్పారు. అవి ఏ 12 గ్రామాలలో నిర్ణయం తీసుకున్నారో చెప్పవలసిందిగా ఒకటి, రెండవది కన్‌సెషనేర్ దగ్గరనుంచి ఏవైతే యులిపిలు పియుపిలు వాటినన్నిటిని అవాయిడ్ చేసినవాటికి వాళ్లకి పేమెంటుచేసే అమౌంట్‌లోనుంచి ఎంత డిడక్షన్ చేశారు. ఎందుకంటే కమిటీ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా ఎందుకు కట్టలేదు, నిర్మాణం ఆపేశారా, ఎందుకు కట్టలేదు, ఒకవేళ చెల్లింపులు ఆపాలని నిర్ణయం తీసుకొని ఉంటే, కన్‌సెషనేర్ దగ్గరనుంచి ఎంత అమౌంట్ ఆపడం జరిగింది. దయచేసి తెలియచేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పట్నం మహేందర్ రెడ్డి : (స్థానిక సంస్థలు)-ఈ ప్రాజక్టు గురించి ఇంతకుముందు ఒక హౌజ్ కమిటి వేయడం జరిగిందని గౌరవసభ్యులు శ్రీ యాదవరెడ్డిగారు సభలో చెప్పడం జరిగింది. అతి తొందరలోనే కమిటి రికమండ్ చేసిన విషయాలు, అవసరం పడితే, ఈ సమావేశాలు ముగిసేలోపు, వీలైతే ఒక మీటింగు పెట్టి సభ్యులకు తెలియచేయడం జరుగుతుంది. గౌరవసభ్యుడు 12 గ్రామాలగురించి అడగటం జరిగింది. అవి, 1. షామీర్‌పేట బైపాస్, 2. తుర్కపల్లి బైపాస్ 3. వంటిమామిడి బైపాస్ , 4. ములుగు బైపాస్, 5. గౌరరం బైపాస్, 6. ప్రజ్ఞాపూర్ బైపాస్, 7. కుక్కునూరు బైపాస్, 8. కొడకండ్ల బైపాస్, 9. రామునిపట్నం బైపాస్, 10.దుత్తేదార్ రిలీజ్‌మెంట్, 11. ఇబ్రహీంపట్నం బైపాస్, 12. సుల్తానాబాద్ బైపాస్, 13. పెద్దపల్లి బైపాస్

మిస్టర్ ఛైర్మన్: Thank you .

క్వశ్చన్ నెం . 299 సభ్యుడి కోరిక మేరకు వాయిదావేయడమవుతున్నది.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

షార్ట్ నోటీస్ క్వశ్చన్ నెం .11 సభ్యుడి కోరిక మేరకు వాయిదావేయడమయినది. షార్ట్ నోటీస్ క్వశ్చన్ నెం. 2

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం 2.

శ్రీ ఎం . ఎస్. ప్రభాకర్ రావు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన హోం శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ప్రజాప్రతినిధులకు కల్పించిన భద్రతా సిబ్బందిని ఉపసంహరించిన విషయం వాస్తవమేనా :

ఆ) అయితే ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయ హోం శాఖామంత్రి గారు (శ్రీ నాయని నర్సింహారెడ్డి)

అ) ఏ ప్రజాప్రతినిధులకూ (ఎం.పి.లు ఎం.ఎల్.ఏ.లు మరియు ఎం.ఎల్.సి.లు) భద్రతను ఉపసంహరించలేదు.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎం. రంగారెడ్డి: అధ్యక్షా, ఈ కౌన్సిల్ చాలామందికి ఉపసంహరించారు. ఇవ్వాళ కౌన్సిల్‌లో అపోజిషన్ లిమిటెడ్ అయిపోయింది. అన్ని గ్రామాల్లో తిరగవలసిన పరిస్థితి వచ్చింది. నా పర్సనల్‌గా కూడా దీనిని తమరి దృష్టికి తీసుకువచ్చాను. నా ముందే తమరు మాట్లాడిదీనిని చూసారు. మరి మంత్రిగారు ఆ విధంగా చెబుతున్నారు.

శ్రీ డి.శ్రీనివాస్: గౌరవసభ్యుడు రంగారెడ్డిగారు ఆ విధంగా ప్రశ్న వేసారు. తనకి విత్‌డ్రా చేసారన్నారు. ఆయన ఒక్కరికే కాదు. మొత్తం కౌన్సిల్‌మెంబర్లకే విత్‌డ్రా చేసారు. 1 + 1 ఉన్నారు. అసెంబ్లీలో 2 + 2 ఉన్నారు. నాకే బాధవేస్తోంది. మీకు చెప్పాము, సి.ఎం. గారికి రిప్రజెంట్ చేసాము. రేట్టిపై చేస్తామన్నారు. కౌన్సిల్ యొక్క గౌరవం తగ్గడంలో ఇదొక రీజన్. కనుక దయచేసి అసెంబ్లీలో ఏ విధంగా ఉన్నదో ఆ రకంగా రెస్టోర్ చేయండి. కొంతమంది సభ్యులకి ఊహించని రీతిలో గన్‌మెన్‌లున్నారు. అది ఏ లెక్కతో ఉన్నారో తెలవదు. కొంతమంది రియల్లీ డిజర్వింగ్ ఉన్నారు. వారికి కూడా విత్‌డ్రా చేసారు. దేనికైనా ఒక పాలసి, ఒక నిబద్ధత ఉండాలి. కౌన్సిల్‌లో మటుకు ఎం.ఎల్.ఏ. లకు ఇచ్చినట్లు 2 + 2 ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. హోం మినిస్టర్‌గారు కూడా ఇక్కడే ఉన్నారు. ఆయన కూడా ఎం.ఎల్.సి. నే. కాని ఎవరికి ఉండాల్సిన భద్రత వారికి ఉండాలి. మమ్మల్నందర్నీ కాపాడాలని వారికి నా విజ్ఞప్తి. దయచేసి దీనిని లైట్‌గా తీసుకోకండి.

ఎందుకంటే మీరు కూడా మెత్తగా తయారయ్యారు. వెనకటిలాగా లేరు. దయచేసి దీనిపై చర్య తీసుకోండి.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు: (స్థానిక సంస్థలు) అధ్యక్షా, నిండుసభలో గౌరవ హోం మంత్రిగారు విత్‌డ్రా చెయ్యలేదని అంటె, ఆరునెలలు అయింది మాదగ్గర విత్‌డ్రా అయ్యి. ఈ కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత సెక్యూరిటీని విత్‌డ్రా చేసారు.

శ్రీ నాయని నర్సింహారెడ్డి: (శాసనసభ నియోజకవర్గం) ఒక్కళ్లు కూడా లేరా

శ్రీ పోట్ల నాగేశ్వరరావు : పూర్వ ప్రభుత్వంలో 2 + 2 ఉండేవారు ఇప్పుడు 1 + 1 అయింది. ఇది మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ మధ్య నేను చర్ల, దుమ్ముగూడెం వెళ్లాల్సివస్తే వాళ్లే 24 మంది పోలీసుల్ని నావెంట పంపాల్సివచ్చింది. అంటే మేము ఆ ప్రాంతాలకి వెళాల్సివచ్చి, మాకు ఏమన్నా జరిగితే, ఒక పి.ఎస్.ఒ. ఉంటే, అతనికే ఏమన్నా జరిగితే, మా రెస్క్యూకి ఇంకో మనిషిలేకపోతే ఎలా? ఈ ప్రభుత్వం ప్రజాప్రతినిధుల్ని ఎలా కాపాడుకుంటుంది? దానికి హోంమంత్రిగారు వివరణ ఇవ్వాలి. మీరుకూడా రీయాక్ట్‌కావాలని కోరుతున్నాను అధ్యక్షా.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు: అధ్యక్షా, ఇటీవల పేపర్లలో కూడా రావడం జరిగింది. మన రాష్ట్రప్రభుత్వం మంత్రివర్యులందరికీ బుల్లెట్‌ప్రూఫ్ వెహికల్స్ అందరికీ ఇవ్వాలి అని నిర్ణయించింది, ఎందుకు అంటే, మావోయిస్ట్ ఏక్టివిటీస్ ఎక్కువయినాయి కాబట్టి. దానికి నేను అభినందిస్తున్నాను, వ్యతిరేకం కాదు. ఏ విధంగా అయితే మంత్రుల లైఫ్ ఇంపార్టెంటో, సభ్యుల లైఫ్ కూడా అంతే. ఇంతకు ముందు అందరికీ 2 + 2 ఉండేది. మంత్రిగారికి ఆఫీసర్ ఎవరో తప్పు సమాచారం ఇచ్చారు. వారిపై చర్య తీసుకోవాలి. వాస్తవం చెప్పాలి. ఈ హౌస్‌కి ఒక సాంక్టిటీ ఉంది. ఎం.పి.ల విషయంలో కూడా ఇదే జరిగింది. సికింద్రాబాద్ ఎం.పి. అంజన్‌కుమార్ విషయంలో కూడా ఇలాగే జరిగింది. ఈ మధ్యకాలంలో ఆయనకి ఎన్నో త్రెటనింగ్ కాల్స్ వస్తున్నాయి. హుస్సేనీ ఆలం పోలీస్‌స్టేషనులో కంప్లయింట్ కూడా ఇవ్వడం జరిగింది. దాని తరువాత ఉన్న ఒక్క సెక్యూరిటీని కూడా తీసివేయడం జరిగింది. ఆయన పాతబస్తీలో ఒక సెన్సిటివ్ ఏరియాలో ఉంటారు. గవర్నర్‌గారి దగ్గరనుంచి కూడా ప్రభుత్వానికి ఒక లెటర్ రాయడం జరిగింది. హోం మినిస్టర్ గారు కూడారాసారు అధ్యక్షా. దీనిపైన వెంటనే ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, ఇందులో స్పెసిఫిక్ ఏమిటంటే అధ్యక్షా పాలసీమేటర్ 1 + 1 లేక 2 + 2 నా అనే కన్ఫ్యూజన్ ఉంది. ఒకటి ఏమిటంటే ఎమ్మెల్యేలకి 2+2 ఉన్నది ఆ ప్రకారమే ఇక్కడ కూడా 2 + 2 ఇవ్వాలి. వాళ్లకి వీళ్లకి డిఫరెన్సు చేయడం కరెక్టు కాదు. అందరికి 2 + 2 ఇవ్వాలి. అలాగే మాజీలకు వెంటనే సెక్యూరిటీని ఉపసంహరించడం కూడా కరెక్టుకాదు. ఇరవై సంవత్సరాలక్రితం మాజీ అయితే సరే, పొలిటికల్ ఏక్టివిటి లేదు, తీసేశారనవచ్చు, కానీ మాజీ అయినవెంటనే ఉపసంహరించడం కరెక్టుకాదు. ఈ ప్రభుత్వం వచ్చినతరువాతనే ఈ పాలసీ పెట్టారు. ఇది కరెక్టు కాదు. ఎందుకంటే కనీసం ఒక టర్మ్ అన్నా పొలిటికల్ ఏక్టివిటీ ఉన్నవారికి ఇవ్వాలి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులకు మా ప్రభాకర్‌గారు చెప్పినట్లు చాలా తప్పు సమాచారముంది. నాదగ్గర లిస్టు ఉంది. శ్రీ జైపాల్‌రెడ్డిగారికి జడ్ కేటగిరీ సెక్యూరిటీని తొలగించారు. శ్రీ సర్వే సత్యన్నారాయణ గారికి మొత్తం గన్‌మెన్లను విత్‌డ్రా చేశారు. కేంద్రమంత్రులు శ్రీ బలరాంనాయక్ గారికి కూడా విత్‌డ్రా చేసి మళ్లీ 1+1 మాత్రమే ఇచ్చారు. అలాగే, కాంగ్రెస్ పార్టీకి చెందిన 121 మాజీ శాసనసభ్యులు, మాజీ పార్లమెంటుసభ్యులందరికీ సెక్యూరిటీని విత్‌డ్రా చేసినారు. సభ్యులు శ్రీ అరికెల నర్సారెడ్డిగారు చెప్పినట్లు, జూన్, 2 వ తేదీన కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. జూలై, 3 వ తేదీన సెక్యూరిటీ రెవ్యూ మీటింగ్ జరిగింది. ఆ ఒక్క నెలలో నామీద రెండుసార్లు అటాక్ జరిగింది. శ్రీ బాగారెడ్డిగారు, నేను పోయేటప్పుడు నామీద మొదటిసారి క్లెమోర్ అటాక్ జరిగినపుడు 5గురు కాంగ్రెస్ కార్యకర్తలు అక్కడికక్కడే చనిపోయారు. రెండవసారి నామీద అటాక్ జరిగినపుడు నేను కొద్దిలో మిస్‌అవడం జరిగింది. 16మంది పోలీసు సిబ్బంది ఆ బాంబు బ్లాస్ట్‌లో చనిపోవడం జరిగింది. రెండుసార్లు నాపై అటాక్ జరిగినా, 1997వ సంవత్సరం తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నుంచి నాకు సెక్యూరిటీ ఉన్నప్పటికీ, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాకు సెక్యూరిటీ వాహనం మరియు సిబ్బందిని తొలగించడం జరిగింది. మాకేమీ అభ్యంతరం లేదు. కానీ, మంత్రి పదవులు, మా ప్రభుత్వం పోగానే మాపై త్రెట్ పోతుంది. సరే, ఇక్కడ మావోయిస్టు త్రెట్‌లేదని చెప్పిన తర్వాత మాజీ పోలీసు అధికారులు శ్రీ హెచ్.జె.దొర 2003వ సంవత్సరంలో పదవీవిరమణ పొందినప్పటికీ ఆయనకు జడ్ ప్లస్ కేటగిరీ, శ్రీ ఎ.అరవిందరావుగారు 2011వసంవత్సరంలో పదవీవిరమణ పొందడం జరిగింది. శ్రీ స్వరణ్‌జిత్‌సేన్ 2009వ సంవత్సరంలో పదవీవిరమణ పొందారు. శ్రీ ఎ.కె.మహంతి 2010వ సంవత్సరంలో పదవీవిరమణ పొందారు. నావద్ద లిస్టు ఉంది. సుమారు 20 మంది మాజీ అధికారులకు పదవీవిరమణ పొందిన తర్వాత కూడా సెక్యూరిటీ వాహనాలు కొనసాగుతున్నాయి. అంటే, వారు పదవీవిరమణ పొందినా వారికి త్రెట్ కంటిన్యూ అవుతుంది. మాపై ఫిజికల్లీ అటాక్ జరిగి, కొద్ది సెకన్లలో మిస్ అయి బ్రతికిపోయినా, మా ప్రభుత్వం

అధికారాన్ని కోల్పోయింది, మామీద లేదు. ఇప్పుడు మీకు వచ్చిందా? వహోంయస్టల అజెండానే అవంలుచేస్తావంని గౌరవ ముఖ్యమంత్రిగారు అన్నారు. జి.ఓ.ఎమ్.ఎస్.నెం. 397 ప్రకారం రూ.27 కోట్లు పెట్టి వాహనాలు మీరు కొంటున్నారు.

అధ్యక్షా, మీకు ఈ లిస్టును ఇస్తాను. ఆ లిస్టులో శ్రీ అంజన్ కుమార్ యాదవ్, శ్రీ వివేక్, శ్రీ పొన్నం ప్రభాకర్, శ్రీ సురేష్‌షట్కార్ మొదలైన నాయకులంతా తెలంగాణ గురించి ఎంతగానో పోరాడారు. రాత్రికి రాత్రే వారికి సెక్యూరిటీని విత్‌డ్రా చేశారు. 2+2 సెక్యూరిటీ ఉంటే, కనీసం 1+1 సెక్యూరిటీ అయినా వారికివ్వండి.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, మా షబ్బీర్ అలీగారు అంటున్నారు తెలంగాణ పోరాటం చేసినవాళ్లకి సెక్యురిటి ఎందుకు అధ్యక్షా.

(అంతరాయం)

మిస్టర్ చైర్మన్: ఒక పద్ధతిలో చర్చ నడుస్తుంటే దానిని తప్పుదోవ పట్టించకండి.

శ్రీ పాతూరి సుధాకర్‌రెడ్డి: అధ్యక్షా నేను ప్రశ్న అడుగుతున్నాను, కాని మాట్లాడనివ్వలేరు.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా మనం ఏం మాట్లాడుతున్నాం. మనని మనం కాంట్రాడిక్టు చేసుకుంటున్నాం. ఎక్కడికి పోతున్నాం, మన గౌరవాన్ని మనం పోగొట్టుకునే వ్యవహారాన్ని దయచేసి చెయ్యకండి. ఎవరైనా గాని తప్పుదారి పట్టించకండి. సెక్యురిటి అనేది సెన్సిటివ్ అంశం. సెక్యురిటి ఎం .ఎల్.సి.లు అందరికి ఉండాలనేది రాజీ లేని అంశం. దానివరకే పరిమితమై ఏదో ఒకటి, రెండు జనరల్ అంశాలు చెబితే చెప్పొచ్చు గాని, తెలంగాణ బిడ్డలము, రాష్ట్రంకోసం పోరాడాము అంటే ఎవరు పోరాడలేదు? ఏ హోదాలో ఉన్నవారికి ఆ సౌకర్యాలు ఉండాలి. అది మేం ఒప్పుకుంటున్నాం. మా సంగతి ఏదో చూడండి, మా హోదాకు తగ్గట్లు కల్పించండి. అంతేగాని దీనిని డైవర్ట్‌చేసి, ఇదంతా అనవసరం.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, నా మీద ఒకసారి అటాక్ అయింది, అప్పుడు అయిదు మంది చనిపోవడం జరిగింది. మీ ద్వారా నేను హోం మంత్రిగారికి చెబుతున్నాను. మొన్ననే 5జి నవంబరుకు జి.ఓ. ఇచ్చి రూ.27 కోట్ల రూపాయలు గౌరవ ముఖ్యమంత్రిగారికి లాండే క్రూషర్ బులెట్ ప్రూఫ్ వెహికల్ ఒక కోటి ముప్పై ఎనిమిది లక్షల రూపాయలు ఒక్కొక్క వెహికల్‌కి జి.ఓ. ఇచ్చినారు. మాకు అభ్యంతరం లేదు. సెక్యూరిటి అవసరం ఉన్నప్పుడు మీరు ఇవ్వండి. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాకు సెక్యూరిటి తగ్గించలేదు, మేము అధికారంలో ఉన్నప్పుడు మాకు అలాంటి కంప్లయింట్స్ రాలేదు. ఇదేంటి సార్, మన తెలంగాణ మనకు రాగానే మన సెక్యూరిటి విత్‌డ్రా చేసేసుకుని, బి.పి. వెహికల్స్ విత్‌డ్రా చేసుకుని, ఇంకా ఇప్పుడున్న ఇద్దరు గన్‌మెన్స్‌ని కూడా విత్‌డ్రా చేసుకుంటే మాకేం అభ్యంతరం లేదు, ఎందుకంటే తెలంగాణ బిడ్డలం. ఎల్.ఒ.పి. గారు చెప్పినట్లు న్యాయం చేయండి. బ్యాగ్రౌండ్ తెలుసుకోండి. ఎస్.ఆర్.సి.లో పెట్టేసినారు. 121 ఎం.పి.లు ఎం.ఎల్.ఎ.లు ఎం.ఎల్‌సిలకు విత్‌డ్రా చేసేసినారు.

శ్రీ పాతూరి సుధాకర్‌రెడ్డి: అధ్యక్షా, ఎల్.ఒ.పి. గారితో నేను కూడా ఏకీభవిస్తున్నాను. ఎందుకంటే ఎం .ఎల్.ఎ. లకు ఎం .ఎల్.సి. లకు తేడా ఉండకూడదు. అసలు సెక్యూరిటి అనేది ఎవరికి ఇవ్వాలి, దాని మీద నిర్దిష్టమైన మార్గదర్శకసూత్రాలు ఉన్నాయి. ఆ సూత్రాల ప్రకారం ఎం.ఎల్.ఎ. లకు ఎలాగైతే అమలు చేస్తున్నారో అలాగే ఎం.ఎల్.సి. లకుకూడా అమలు చేయాలి. దీంట్లో డీవిఏషన్ మాత్రం ఉండరాదు. కాబట్టి ఆ చర్య తప్పకుండా తీసుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యుడు శ్రీ షబ్బీర్ అలీగారు సెక్యురిటి విత్‌డ్రా చేసామన్నారు. ఆయనకు 2 + 2 ఇచ్చారు అధ్యక్షా. మిగతా ఎం . ఎల్‌సి. లకు 1+1 ఇవ్వగా, వారికి 2+2 ఇచ్చారు. అవసరమైతే, వారికి ప్రమాదం ఉందనుకుంటే జిల్లాలకు వెళ్లినప్పుడు, ఎస్.పిలు వారికి అవసరమైన సెక్యురిటిని ఇస్తారు. వారికి అప్లికేషన్ పెట్టుకుంటే మీకు ఏ సాయం అంటే ఆ సాయం చేస్తారు.

(అంతరాయం)

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: థ్రెట్ ఉంది కాబట్టే మీకు 2+2 ఇచ్చారు. అధ్యక్షా, రిటపిటిషన్ నెంబర్లు 291/95, 433/96 మరియు 12172/96 కేసులలో హైకోర్టు ఆదేశాలప్రకారం ప్రజాప్రతినిధులకు రాష్ట్రప్రభుత్వం జి.ఓ. నెం.655, తేది 13.3.1997 లో ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం, ప్రజాప్రతినిదులు, ప్రైవేటు వ్యక్తులకి సెక్యురిటి ఇవ్వడం జరుగుతుంది. 372014 నాడు జరిగిన సెక్యూరిటి రెవ్యు కమిటిమీటింగులో అందరు ఎం.పి.లు, ఎం. ఎల్‌సిలు, 2+2 పి..ఎస్.ఓ.లు మరియు గన్‌మెన్లను, రాజ్యసభ ఎం .పి.లకు ఎం.ఎల్‌సి. లకు కనీసం 1+1 పి.ఎస్.ఓలు, గన్‌మెన్లను కేటాయించాలని లేదా కొనసాగించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇట్టి సెక్యూరిటి వారివారి రాజకీయ అనుబంధాలకి అతీతంగా కేటాయించడం, లేదా కొనసాగించడం జరుగుతుంది. ఏడుమంది రక్షణ కొరకు వర్గీకరించబడిన అయిదుగురు రాజ్యసభ ఎం. పి. ఎం.ఎల్‌ఏ లకు బిపి వాహనాలు కేటాయించడం జరిగింది.

2.00 మ. 25 మంది ప్రజాప్రతినిధులు ఎన్నికైతే, వారిలో ఎవరికైతే కనీస సెక్యూరిటీ 1+1 కంటే ఎక్కువ సెక్యూరిటీ ఉందో అటువంటి వారికి సెక్యూరిటీ తగ్గించడం జరిగింది. వీళ్లలో ఒకరు లోక్‌సభ యంపీ, 8మంది రాజ్యసభ యంపీలు, 6గురు ఎమ్మెల్యేలు, 10మంది ఎమ్మెల్సీలున్నారు. 2014లో సెక్యూరిటీ కమిటీ సమీక్షా సమావేశం జరిగిన తర్వాత కొంత మంది ప్రజాప్రతినిధులకు, తాజాగా గ్రహించబడిన ముప్పును పరిగణలోకి తీసుకుని సెక్యూరిటీ పెంచడం జరిగింది. ఎట్టి ముప్పు పొంచిలేని తాజా మాజీ యంపీలకు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మొత్తం 181 మందికి సెక్యూరిటీ ఉపసంహరించడం జరిగింది. ముప్పు కలిగిన అతి కొద్ది మంది మాజీ సభ్యులకు సెక్యూరిటీ కొనసాగించడం జరుగుతోంది. ముప్పు లేదని గ్రహించిన 14మంది వ్యక్తులకు సెక్యూరిటీ తగ్గించడం జరిగింది. వీళ్లలో ఆరుగురు మాజీ తాజా ఎమ్మెల్యేలు, ఒక మాజీ యంపీ, నలుగురు ప్రైవేటు వ్యక్తులు మరియు నలుగురు పోలీసు ఆఫీసర్లు కూడా ఉన్నారు. కొత్తగా సెక్యూరిటీ కోసం, ఉపసంహరించిన సెక్యూరిటీ పునరుద్ధరణకు 95 దరఖాస్తులు వచ్చాయి. వీళ్లలో ముప్పు ఉందని గ్రహించిన 26మందికి సెక్యూరిటీ కేటాయించడం జరిగింది. ముప్పు లేదని గ్రహించిన 63మందికి సెక్యూరిటీ తిరస్కరించడం జరిగింది. మిగతా ఆరుగురి దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావుః గతంలో ఇచ్చారు కదా, ఇప్పుడు ఎందుకు తగ్గించారన్నదే మా ఆవేదన.

శ్రీ నాయిని నర్సింహారెడ్డిః నక్సలైట్ ఏరియాలో తిరిగే ప్రజాప్రతినిధులు లోకల్ యస్పీ, డియస్‌పి లకు ఖచ్చితంగా పర్యటన గురించి ముందస్తు సమాచారం ఇస్తే వారికి తగిన బందోబస్తు కూడా కల్పించడం జరుగుతుంది.

శ్రీ బి. వెంకట్రావ్ః అధ్యక్షా, మీద్వారా హోం మినిస్టర్ గారికి రిక్వెస్ట్ చేస్తున్నాం. ఎమ్మెల్యేలకు ఏరకంగానైతే సెక్యూరిటీ 2+2 ఉందో అదే రకంగా ఎమ్మెల్సీలకు కూడా 2+2 గన్‌మెన్లను ఇవ్వాలి. ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గంలో మాత్రమే తిరుగుతారు, కానీ ఎమ్మెల్సీలు అనేక జిల్లాలలో తిరగవలసి ఉంటుంది. ఎమ్మెల్సీలకు సెక్యూరిటీ తీసేయడం అన్యాయం. నేను ఎమ్మెల్సీ కాకముందు నాకు 2+2 గన్‌మెన్లు ఉండేవారు. ఎందుకంటే నక్సలైట్ల జిట్టు ఉంది. ఒకసారి మా ఇంటి మీద ఎటాక్ కూడా జరిగింది. మాకున్న కారును కాల్చేశారు. నేను ఎమ్మెల్సీగా, సింగరేణి కాలరీస్ కార్మిక నాయకుడిగా నాలుగు జిల్లాలు తిరగాలి. నాలుగు జిల్లాలలో కూడా పూర్తిగా అటవీ ప్రాంతంలో పర్యటన చేయాలి. ఉదాహరణకి ఖమ్మం నుంచి మణుగూరు వెళ్లాలంటే అటవీ ప్రాంతం నుంచే వెళ్లాలి, ఖమ్మం జిల్లా నుంచి ఇల్లెందుకి, గోదావరిఖని నుంచి భూపాల్‌పల్లికి వెళ్లాలంటే అడవిలోనే వెళ్లాలి. నాకు సెక్యూరిటీ 1+1 కి ఇటీవల తగ్గించారు. నేను ఎమ్మెల్సీ కాకముందే 2+2 గన్‌మెన్లు ఉండే వారు. లోకల్ పోలీసులకి చెప్పినా ఎటువంటి సెక్యూరిటీ ఇవ్వడం లేదు. నాకు నక్సల్స్ threat ఉందని పోలీసు ఇన్ఫర్మేషన్ ఉంది. ఒకసారి తగ్గిస్తే ఇంటెలిజెన్స్ వాళ్లు వెరిఫై చేసి ఈయనకి threat ఉన్న మాట నిజమే అని చెప్పి మళ్లీ పెంచారు, ఎమ్మెల్సీ కాకముందు. కాబట్టి మీద్వారా హోం మినిస్టర్ గారిని రిక్వెస్ట్ చేసేదేమంటే – ఇది వరకు ఎమ్మెల్సీలకు ఎవరికైతే 2+2 గన్‌మెన్లు ఉన్నారో వారందరికీ కూడా 2+2 గన్‌మెన్లని ఇవ్వాలని కోరుతున్నాను. Life threat ఉన్న వారికి కూడా 1+1 గన్‌మెన్లు మాత్రమే ఉన్నారని హోం మినిస్టర్ గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ః అధ్యక్షా, ఇష్యూ జనరల్. ఎమ్మెల్యేలకు 2+2 ఉన్నారు, ఎమ్మెల్సీలకు 1+1 ఉన్నారు, వ్యక్తిగత కారణాల వల్ల అడిషనల్ సెక్యూరిటీ కావాలని అడిగితే that is between the government and the individual. ఇప్పుడు మా ఎమ్మెల్సీల పరిస్థితి ఏమిటి? ఎమ్మెల్సీలందరికీ 2+2 ఇచ్చే అవకాశం లేదా, లేకపోతే ఎందుకు లేదు? ఇచ్చే ప్రతిపాదన గవర్నమెంటు చేయవలసిన అవసరం ఉందనే మాటని మనవి చేస్తున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వరరావుః అధ్యక్షా, ఎమ్మెల్యేలందరికీ threat perception ఉన్నట్లుగా, 2+2 ఇచ్చినట్లుగా చెప్పారు. ఎమ్మెల్సీలకు ఎవరికీ threat perception లేదనేది హోం డిపార్టుమెంటు తాలూకు presumption. ఎమ్మెల్సీలకి threat perception లేదని, ఎమ్మెల్యేలకి మాత్రమే threat perception ఉందనే పద్ధతిలో మీరు సెక్యూరిటీ ప్రొవైడ్ చేశారు. కానీ మాకు నాలుగు నెలల క్రితం 2+2 security ఉంది. ఈ నాలుగు మాసాలలో కొత్త ప్రభుత్వం వచ్చి అడుగులు కూడా నేర్చుకోలేదు, నాకు ప్రమాదం లేదని చెప్పే పరిస్థితికి ఎలా వచ్చారో చెప్పాలని హోం మినిస్టర్ గారిని కోరుతున్నాను.

శ్రీ టి. పద్మారావుః అధ్యక్షా, నేను కూడా గత 25, 30సంవత్సరాల నుం౹ రాజకీయాలలో ఉన్నాను. ఇతర పార్టీల మీద నిందలు వేయాలని నేను చెప్పడం లేదు. నాకు తెలిసి శాసనసభ్యులకి 2+2 security ఎలా ఉండెనో, శాసన పరిషత్ సభ్యులకి కూడా 2+2 security ఉండేది. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని తీసేయలేదు, previous government 2+2 తీసేసి 1+1 పెట్టడం జరిగింది. అది మేము తీయలేదు.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి అధ్యక్షా, నేను మాజీ మంత్రిగా ఉన్నా, ఎమ్మెల్సీ అయ్యేంత వరకు 1+1 ఇచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వంలో. ఆనాడు హోం మినిస్టర్‌గా ఉన్న జానారెడ్డి గారి దగ్గరికి వెళ్లి అడిగాను,

ఏమి సార్ నాకెందుకు 1+1 ఇచ్చారు, 2+2 ఇవ్వాలి కదా అని అడిగాను. లేదు, గన్‌మెన్ల షార్టేజ్ ఉంది, 1+1 తో సర్దుకోమన్నారు. మొన్నటి వరకు 1+1 తోటే సర్దుకున్నాను. కొంత మంది గౌరవ సభ్యులు సెక్యూరిటీ విషయంపై కోర్టుకెళ్లారు. కోర్టు కూడా ఆదేశాలు ఇవ్వడం జరిగింది, ఆ ఆదేశాల ప్రకారం మేము నడుచుకుంటున్నాం. అసలు వాళ్లు కోర్టుకెందుకు వెళ్లారు? ఎవరైనా ఎమ్మెల్సీలకు ముప్పు ఉంటే తప్పకుండా భద్రత కల్పిస్తాం, వారికి రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

శ్రీ కె. యాదవరెడ్డిః అధ్యక్షా, నిజానికి డిబేటంతా ప్రక్కదారి పడుతోంది. కేవలం ఒక ప్రశ్న ఏమంటే – ఉదాహరణకి రంగారెడ్డి జిల్లా ఉంది, ఆ జిల్లాలోని ఎమ్మెల్యేలందరికీ threat perception వుంది, ఎమ్మెల్సీలకు లేదని ఏ రకంగా జడ్జ్ చేస్తారు? అసలు ఎమ్మెల్యేలకు 2+2 ఎందుకు, ఎమ్మెల్సీలకి 1+1 ఎందుకన్నది ఇక్కడ ప్రశ్న. సెక్యూరిటీ అందరికీ సమానంగా ఎందుకు ఉండకూడదు? వాళ్లకేమి స్పెషల్? తిరిగే ఏరియా ఒకటే, ఎమ్మెల్యేకి threat perception ఉంటుంది, ఎమ్మెల్సీకి threat perception ఉండదు అని చెప్పడం సరైన పద్ధతి కాదు. మీకేదైనా ఇబ్బంది ఉంటే చెప్పండి, సెక్యూరిటీ సిబ్బంది తక్కువగా ఉన్నారు కాబట్టి త్వరలో పెంచి అందరికీ ఏర్పాటు చేస్తామని చెప్పవచ్చు. కోర్టు గురించి చెబుతున్నారు, ఎమ్మెల్యేలకి సెక్యూరిటీ ఇచ్చి ఎమ్మెల్సీలకు వద్దని కోర్టు చెప్పిందా? దీని మీద categorical గా ఆన్సర్ చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డిః కొంత మంది కోర్టుకెళ్లారు. కోర్టు ఆదేశాలు ఇచ్చింది. దాని ప్రకారం నడుచుకుంటున్నాం . ఎమ్మెల్సీలకి సెక్యూరిటీ ఎప్పుడూ కూడా 1+1 మాత్రమే ఉంది. ఖమ్మం జిల్లా నక్సలైట్ ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్సీలకి ఎక్కువ సెక్యూరిటీ ఇచ్చారు.

మిస్టర్ ఛైర్మన్ః మినిస్టర్ గారూ, సభ యావత్తు ఎమ్మెల్సీలకి సెక్యూరిటీ పెంచమని కోరుతోంది కాబట్టి దానిపై దయచేసి ఆఫీసర్స్‌తో, మంత్రి మండలిలో సమీక్ష జరపండి. సమీక్ష జరిపి ఆవిధంగా ఆదేశాలు ఇవ్వండి.

శ్రీ నాయిని నర్సింహారెడ్డిః అధ్యక్షా, మీ ఆదేశం ప్రకారంగా తప్పకుండా మా సెక్యూరిటీ కమిటీ కూర్చొని, మా ముఖ్యమంత్రి గారితో కూడా మాట్లాడుతాం. పోలీసు ఆఫీసర్స్‌తో కూడా మాట్లాడుతాం, పరిశీలిస్తాం, ఆలోచిస్తాం.

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

1. శ్రీ డి. శ్రీనివాస్ , శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం – రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో గల దేశీయ విమాన విభాగానికి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ యన్.టి. రామారావు పేరు పెట్టిన విషయాన్ని చర్చించాలని ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తూ తీర్మానం మూవ్ చేయడం జరిగింది.

2. శ్రీ అరికెల నర్సారెడ్డి మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం – వరంగల్ మరియు ఆదిలాబాదు జిల్లాలలో గల ఎ.పి. రేయాన్స్, సిర్పూర్ పేపర్ మిల్లు కంపెనీలను మూసేయడం గురించి చర్చించాలని ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తున్నాం . వేరే ఫార్మ్‌లో రండి.

3. శ్రీ కె. దిలీప్ కుమార్ గారు ఇచ్చిన వాయిదా తీర్మానం – రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు, నగరంలో జరగుతున్న చైన స్నాచింగ్‌కేసులు, మహిళల అభద్రతాభావం మీద చర్చించాలని ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తున్నాం.

బిఏసి మీటింగు ఛాంబర్‌లో జరుగుతుంది కాబట్టి కమిటీ సభ్యులందరు కూడా హాజరు కావలసిందిగా కోరుతున్నాను.

2014, నవంబర్ 24 వ తేదీ సోమవారం ఉదయం 10.00గంటలకు తిరిగి సమావేశమయ్యేందుకు సభను వాయిదా వేస్తున్నాం.

(The House, then adjourned at 2.10p.m. to meet again at 10.00 a.m. on Monday, 24th November, 2014).

*****

“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”